వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 2, డిసెంబర్ 2023 | 16 పేజీలు



# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు సిద్ధం చేయండి



16లో..

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్ :*


ఓట్ల లెక్కింపునకు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏను మాముల మార్కెట్ యార్డులోని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు

# రేపే కౌంటింగ్.. అభ్యర్థుల్లో... టెన్షన్

- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- అంతా సైలెంట్ ఓటింగ్‌పైనే చర్చ

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో హోరాహోరి తలపడిన అభ్యర్థుల భవితవ్యం రేపే తేలనుంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్... బిజెపి నువ్వా నేనా అనే విధంగా తలపడగా రెండు నియోజకవర్గాల్లో మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్య గట్టి పోటీ నెలకొన్నట్లు పోలింగ్ సరళిని పరిశీలిస్తే తెలుస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా సైలెంట్ ఓటు ఏ పార్టీ కొంప ముంచుతుందోనే చర్చ కూడా ఓరుగల్లు జిల్లాలో జోరందు కుంది. కాగా ఎగ్జిట్స్ పోల్స్ హస్తం వైపే మొగ్గు చూపు తుండటతో అవలీలగా గెలుస్తామని ధీమాతో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా నియోజకవర్గాల వారిగా తమ అనుచరుల ద్వారా పోలింగ్ గ్రౌండ్ రిపోర్టు వివరాలను తెప్పించుకొని పోలింగ్ సరళితో పాటు కూడికలు తీసివేతలతో అభ్యర్థులు లెక్కల్లో నిమగ్నం అయ్యారు. జిల్లాలో ఎవరికి వారే కాంగ్రెస్.. బిఆర్ఎస్ అభ్యర్థులు




వివరాలు 2లో..



16లో..

# బీఆర్ఎస్ పార్టీ... గెలుపు తథ్యం

- ప్రజలపై నమ్మకం, విశ్వాసం ఉంది
- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామలో గెలుపు తథ్యమని, ఆ నమ్మకం, విశ్వాసం ఉందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీ ఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి పాల్గొని మాట్లా డుతూ ఎన్ని బేధాభిప్రా యాలు ఉన్నా పార్టీకి కట్టుబడి నిలబడిన కార్యకర్తలు 45రోజులుగా ఐక్యంగా పనిచేశార న్నారు. అందరూ ఐక్యంగా ఉండి జనగామలో బీఆర్ఎస్‌ను గెలిపించుకోబోతున్నారన్నారు. రాత్రనక, పగలనక పార్టీకోసం పనిచేసిన శ్రేణులకు శిరస్సువంచి వందనం చేశారు. నియోజక వర్గంలో ప్రచారం ఒక ప్రణాళికాబద్ధంగా జరిగిందని, 131గ్రామాలు, రెండుపట్టణాలు, ఎనిమిది మండలకేంద్రాల్లో ఇంటింటికి వెళ్లి ముఖ్యనాయకులతో కలిసి ప్రచారం చేశామన్నారు. పట్టణంలోని మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు అంతా తనవైపు ఏకపక్షంగా ఉన్నారని, చాలా గౌరవప్రదంగా బీఆర్ఎస్‌పార్టీ గెలువబోతుందని, ఇందులో ఎవరికీ కించిత్ అనుమానం కూడా లేదన్నారు. ఓటర్లను ప్రతిపక్షాలు ప్రలోభపెట్టాలని, బెదిరించాలని చూసినా విచక్షణతో

వివరాలు 2లో..

# సమ్మన్న.. మళ్లీ హోటల్ ప్రారంభించాడోచ్

- మండల ప్రజలకు రుచికరమైన భోజనానికి దోకా లేదు
- 75 ఏళ్ల వృద్ధాప్యంలో సైతం భోజనం అందరికీ పెట్టాలనే ఆలోచన



*నల్లబెల్లి, ప్రభాతవార్త*

బాబాయ్ హోటల్ బ్రహ్మానందం అని సినిమాలో చూసి బ్రహ్మానందం చిన్ననాటి నుండి 80 ఏళ్ల వయసు వచ్చే వరకు చిన్న హోటల్‌తో ప్రారంభించి పెద్ద హోటల్గా అభివృద్ధి చెంది ప్రజల మన్ననలను పొందుతూ కనిపించిన రెండున్నర గంటల సినిమాను చూసి మనం ఎంతో ఆనందించాం. అలాంటిది నిజజీవితంలో ఒక వ్యక్తి సుమారు 50 సంవత్సరాలు తన కుటుంబ సభ్యులతో హోటల్ నడుపుకుంటూ తన మండలమే కాక పరిసర మండలాలు పట్టణాల్లో సైతం తన రుచికరమైన వంటలతో ఆహా అదుర్స్ అనిపించుకున్న వ్యక్తి వరంగల్ జిల్లా

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన హోటల్ సమ్మన్న(బొడిగే) హోటల్‌కి వెళ్తే కన్నులారా కనిపిస్తుంది. మండల కేంద్రానికి చెందిన సమ్మన్న తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో తన తల్లి సహకారంతో చిన్న వయసులోనే చిన్నగా హోటల్ ప్రారంభించి కొన్నాళ్లకు వివాహం

# కౌంటింగ్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షా సమావేశం

**కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని పెంబర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే కాలేజీ (వీబీఐటీ)లో ఈనెల 3న జరిగే సాధారణ ఎన్నికలు-2023 జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజక వర్గాల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య శుక్రవారం రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ ఆఫీ సర్లతో ఏర్పాట్లపై సమీక్షా సమా వేశం నిర్వ హించారు. ఈసందర్భంగా

16లో..

# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా
- నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి
- రేపు అంబేద్కర్ స్టేడియంలో మినీ ఫంక్షన్‌హాల్ నందు కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు
- కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి
- 23రౌండ్లలో భూపాలపల్లి అసెంబ్లీ కౌంటింగ్ నిర్వహణ
- కౌంటింగ్ నిర్వహణపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధి కారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్

౧ పేజీలో...

# సమ్మన్న మళ్లీ హోటల్ ప్రారంభించాడోచ్

## మొదటి పేజి తరువాయి

వివాహం చేసుకున్న అనంతరం తన భార్య కుటుంబ సభ్యులతో సైతం హోటల్‌ను నడిపించడంతో పాటు మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాలు, పట్టణాల వ్యక్తులకు సైతం రుచికరమైన భోజనాన్ని అందించి ఆకలి తీర్చేవాడు. దాదాపు 50 సంవత్సరాలు హోటల్‌ను నడిపించిన తాను 75 ఏళ్ల వయసులో హోటల్ ప్రారంభించడం విశేషం. ఇటీవల దాదాపు ఆరు సంవత్సరాలు హోటల్ వృత్తిని మానివేయడంతో మండల కేంద్రానికి వచ్చే మిగతా గ్రామాలకు, మండలాలకు సంబంధించిన ప్రజలకు సరైన భోజనం హోటల్లో దొరకక ఇబ్బందులను ఎదుర్కొనే వాళ్లు. ఇది గమనించిన సమ్మన్న మళ్లీ హోటల్ ప్రారంభించి తన ఇంటి భోజనం లాగా అందరు రుచికరమైన భోజనాన్ని తినాలి అదే నా శేషజీవితమైన లక్ష్యం అని కోరుకుంటూ శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. మరొక విశేషంఏంటంటే ఈ హోటల్లో బయట వక్తులు ఎవరు ఉండరు కుటుంబ సభ్యులు మాత్రమే ఈ హోటల్‌ను నడిపిస్తూ సమ్మన్న హోటల్ అదుర్స్ అని జిల్లా వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న విషయం విధితమే. నర్సంపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ములుగు పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సైతం సమ్మన్న హోటల్ భోజనం, నాస్తా(టిపిన్) అంటే లొట్టలేసుకుంటూ భుజిస్తారని పలువురు పేర్కొన్నారు. సమ్మన్న హోటల్ చాయ్ బలే హాయ్ అని గతంలో సుమారు 30 సంవత్సరాల క్రితం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కెనాలి తవ్వకాల కోసం వచ్చిన వివిధ జిల్లాల అధికారులు కూలీలు సూపర్వైజర్లు వారి వారి క్యాంపుల్లో ఉన్న భోజనాన్ని సైతం నిరాకరించి సమ్మన్న హోటల్ భోజనమే తినాలని తన హోటల్‌కి వచ్చి భూజించిన దాఖలాలు చాలా ఉన్నాయి. వరంగల్ జిల్లా నుండి పాలమూరు జిల్లా వరకు. ఇటు నల్గొండ జిల్లా నుండి గుంటూరు కృష్ణాజిల్లా వరకు హోటల్ సమ్మన్న భోజనం పేరు ఇప్పటికీ చాలా మంది గుర్తుపెట్టు కుంటున్నారు. వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి చిన్న స్థాయి ఉన్నతాధికారులు సిబ్బందితో పాటు బడాబడా రాజకీయ నాయకులకు సమ్మన్న హోటల్ అంటే తెలియని వారు లేరు. ఈ నేపథ్యంలో సమ్మన్న సుజాత వృద్ధాప్యంలో సైతం విశ్రాంతి తీసుకోవడం ఎందుకు పలువురికి ఇంటి భోజనం లాగా రుచికరమైన భోజనాన్ని అతి తక్కువ ధరలో అందించి హోటల్కు వచ్చిన వ్యక్తులు కడుపునిండా భోజనం చేస్తే అది మాకు తృప్తికరంగా ఉంటుందని సమ్మన్న దంపతులు పేర్కొన్నారు. దంపతుల సంతానం ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమారులు వారిని సైతం సమాజంలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్ది వారిపై ఆధారపడకుండా జీవించాలని సంకల్పం తీసుకోవడం మరో గొప్ప విషయం. మొత్తానికి సమ్మన్న బాబాయి హోటల్ మరో మారు ప్రారంభం కావడంతో మండల ప్రజలు, స్థానికులు వివిధ మండలాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# రేపే కౌంటింగ్ అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్

## మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో హోరాహోరి తలపడిన అభ్యర్థుల భవితవ్యం రేపే తేలనుంది. ఒరుగల్లు ఉమ్మడి జిల్లాలోని 12 నియోజక వర్గాల్లో పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్... బిజెపి నువ్వా నేనా అనే విధంగా తలపడగా రెండు నియోజకవర్గాల్లో మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్య గట్టి పోటీ నెలకొన్నట్లు పోలింగ్ సరళిని పరిశీలిస్తే తెలుస్తుందని రాజకీయ విశ్లేషకులు భావి స్తున్నారు. కాగా సైలెంట్ ఓటు ఏ పార్టీ కొంప ముంచుతుందోనే చర్చ కూడా ఒరుగల్లు జిల్లాలో జోరందుకుంది. కాగా ఎగ్జిట్స్ పోల్స్ హస్తం వైపే మొగ్గుచూపుతుండటతో అవలీలగా గెలుస్తామని ధీమాతో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా నియోజకవర్గాల వారిగా తమ అనుచరుల ద్వారా పోలింగ్ గ్రౌండ్ రిపోర్టు వివరాలను తెప్పించుకొని పోలింగ్ సరళితో పాటు కూడికలు తీసివేతలతో అభ్యర్థులు లెక్కల్లో నిమగ్నం అయ్యారు. జిల్లాలో ఎవరికి వారే కాంగ్రెస్.. బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో ఏడు నుంచి 9 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని ఒక మూడు మాత్రమే అధికార పార్టీ గెలువబోతుందని, అత్యధిక సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్‌ను వెల్లడించిన విషయం విధితమే రెండు మూడు సంస్థలు మాత్రం బార్ఎస్ హైట్రిక్ సాధిస్తుందని, బిఆర్ఎస్‌దే గెలుపు అని చెబుతున్నప్పటికి మెజార్టీ సర్వే సంస్థలు కాంగ్రెస్ అధికా రంలోకి రాభోతుందని చెబుతుండటంతో రాజకీయ విశ్లేషకులు సైతం హస్తందే హవా అని చర్చించు కుంటున్నారు. కాగా బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం తామే గెలుస్తామని కొందరు మీడియా ముందుకు వచ్చి శుక్రవారం ప్రకటించారు. ఏదేమైనప్పటికి ఈవీఎంలో దాగి ఉన్న అభ్యర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో తేలనుంది.

## మాదంటే మాదే గెలుపు...అభ్యర్థుల ధీమా

### -ఉత్కంఠలో గ్రామాలు

### -బిజెపి వల్ల ఎవరికి లాభం జరిగేనో

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్1,ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ మేమంటే మీమే గెలుస్తామంటూ చర్చలు జరుపుతున్నారు. రెండు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువడనుండగా అభ్యర్థులతో సమానంగా స్థానిక లీడర్లు సైతం ఆత్రుత పడుతున్నారు. మా అభ్యర్థి ఖచ్చితంగా ఏది ఏమైనా గెలుస్తారనే ధీమాలో ఎవరికి వారు ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో భాగా అభివృద్ధి చేశామని దానికి సానుకూలంగా మా అభ్యర్థి గెలుస్తాడనే ధీమాతో ఉండగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు జాబ్‌క్యాలెండర్, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదాలు, ప్రజలను పట్టించుకోకపోవడం వల్ల మాకు లాభం చేకూరుతందనే అంచానాలతో ఉన్నారు. ఏది ఏమైనా బహిరంగంగా మేమే గెలుస్తామని ధీమాగా చెబుతున్నప్పటికీ లోపల మాత్రం ఉత్కంఠ అలాగే ఉంది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై ఉన్న అభ్యర్థుల జాతకాలు ఆదివారం ఫలితాలతో తెలనుండడంతో ప్రజలందరు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు.

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఈ నెల మూడో తేదిన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద జరుగనున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ, నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించి వాటి గురించి అధికారులను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరకాల, వరంగల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్, ఎల్ఈడి, తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల లోపల ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల గురించి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు.

# ఈవిఎంలలో అభ్యర్థుల భవితవ్యం

**ఎవరి లెక్కలు వారియే**

**గెలుపుపై ఎవరి ధీమా వారిదే**

**అంతు చిక్కని ఓటర్ నాడి**

**ఎవరు పక్కగా గెలుస్తారని చెప్పని వైనం**

**ఒక్కొక్క ప్రాంతం ఒక్కొక్క లెక్కగా పోలింగ్**

**నరాలు తెగే ఒత్తిడిలో అభ్యర్థులు**

**ఎవరు గెలిచిన 5 నుండి 8 వేల లోపు ఆధిక్యంతోనే గెలుపు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈ అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థులు నామినేషన్, ప్రచారం,పోలింగ్ ప్రక్రియపూర్తి కావడంతో అభ్యర్థుల భవితవ్యం ఈవిఎం బాక్స్‌లలో భద్రంగా ఉన్నాయి. కాగా గత రెండు నెలల నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటి చేసే వారు టికెట్లకై తీవ్ర ప్రయత్నాలు చేసిన ఆయా పార్టీల అధిష్టానం సర్వేలు చేసి టికెట్లు ఇచ్చే వారికే అందజేసినారు.టికెట్ వస్తుందని కొందరు అభ్యర్థులు వాళ్ల మిత్రులను, శ్రేయోభిలాషులను కలిసి టికేట్ మాకే వస్తుంది కొంత డబ్బు పరంగా సహాయం చేయాలి, తీవ్ర ప్రయత్నాలను చేశారు. కాని టికెట్ రాక పోవడంతో తీవ్ర నిరసనకు గురయ్యారు. కాగా జగిత్యాల జిల్లాలో మూడు నియెజక వర్గాలు ఉన్నాయి. జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్తిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్తిగా వైద్యులు సంజయ్ కుమార్, బిజెపి అభ్యర్థిగా వైద్యురాలు బోగ శ్రావణిలు కాగా, కొరుట్ల అభ్యర్థులుగా బిజెపి అభ్యర్థిగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, కాంగ్రెస్ జువ్వాడి నర్సింగా రావు, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు కల్వకుంట్ల సంజయ్, అలాగే ధర్మపురి అభ్యర్థులుగా కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, బిజెపి అభ్యర్థిగా ఎస్ కుమార్‌లు లు టికెట్‌లు పోంది తీవ్ర స్థాయిలో ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకున్నారు. కాగా ఈ గత నెల 30 న జరిగిన పోలింగ్ ఓటర్లు ఓటు వేయడానికి భారులు తీరారు. ఓటర్లలో చైతన్యం వెల్లువిరియడంతో 74.87 శాతం పోలింగ్ ప్రశాంతంగా వాతావరణంలో పూర్తి అయింది. జగిత్యాల జిల్లాలో మూడు నియోజక వర్గాలు ఉన్నాయి అందులో జగిత్యాల,కోరుట్ల, ధర్మపురి,నియోజక వర్గాలు ఉన్నాయి. జగిత్యాల నియోజకవర్గంలో ఓటర్లు 2, 31,468, అందులో మగ 1,11,720, ఆడ 1, 19, 7,28, , కొరుట్ల 2, 40.855, , మగ 1,15,07, ఆడ 1,25,824, , ధర్మపురి 2, 26,880, మగ 1,11, 172, ఆడ1, 15, 702 మం ది ఓటర్లు ఉన్నారు. ఈ మూడునియోజక వర్గాలలో మొత్తం 732 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. జగిత్యాల నియెకవర్గంలో పోలింగ్ బూత్‌లు 254, కోరుట్ల నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లు 262 ,, ధర్మపురిలో నియోజక వర్గంలో పోలింగ్ బూత్‌లు 216, ఉన్నాయి.కాగా ఆయా నియోజక వర్గాలలోని బూత్‌లలో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చినాయి. మహిళలు ఎవరికి వేశారు. పురుషులు ఎవరికి ఓటు వేశారు. అని ప్రదాన పార్టీల అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. కొందురు మాకు ఈ గ్రామంలో, ఈ పట్టణంలో ఓట్లు ఎక్కువగా వస్తాయని, ఈ కులం ఓట్లు ఎక్కువగా ఉన్నాయని వీరు మాకే వేస్తారని వీళ్ల ఓట్లతో తప్పని సరిగా గెలుస్తామని లెక్కలు వేసుకోని ఎవరికి వారే గెలుపుపై ధీమాతో ఉన్నారు.కాగా జగిత్యాల నియోజక వర్గంలో ఓట్లు 2,31,468 ఉండగా పోలైనమగ 78,92, ఆడ 95,651, ఓట్లు పోలు కాగా మొత్తం పోలైన ఓట్లు 1,74,584, కోరుట్ల మొత్త ఓట్లు 2, 40, 855, కాగా పోలైన ఓట్లు మగ 80,353,ఆడ 1,01785 పోల్ కాగా మొత్తం పోలైనవి 1, 82,140, అలాగే ధర్మపురి మొత్తం ఓట్లు 2, 26, 880, కాగా పోలైన ఓట్లు మగ 83,567, ఆడ 95,704 పోల్ కాగా మొత్త పోలైనవి 1,79,271 ఓట్లు పోలైనవి. ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజక వర్గంలో కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి మూడు ప్రదాన పార్టీలు త్రిముఖ పోటి ఉండగా జగిత్యాలలో కొన్ని వార్డులలో బిజెపి ఆధిక్యం వస్తుందని అంచనా వేయగా, మైనార్టి ఓట్లు కాంగ్రెస్‌కు పడుతాయని అంచనా వేయగా జగిత్యాల టౌన్‌లో బిఆర్ఎస్ తక్కువగా ఓట్లు పడుతాయాని పలువురు అంచనాలు వేస్తున్నారు. రాయికల్ టౌన్‌లో బిజెపికి వేచి చూస్తే ఎవరు ఓడుతారో ఎవరు గెలుస్తారో తెలిసి పోతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# కారు ప్రమాదంలో మహిళ మృతి

**- న్యాయం చేయాలని బంధువుల ఆందోళన**

**ప్రభాతవార్త- బాలసముద్రం**

ఓ మహిళను కారు డీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. హనుమకొండ నగరంలోని కాజిపేటలో గల సెయింట్ గాబ్రియల్ స్కూల్ నుండి బయటికి వచ్చి బైక్ ఎక్కబోతున్న కవితా అనే ఓ మహిళను ఎక్సైజ్ సిఐ శరత్‌కొడుకు వంశీ అతివేగంగా టీఎస్03ఎఫ్‌ఏ9881 అనే నెంబర్ గల కారుతో మహిళను గుద్దాడు. దీంతో కవిత అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా తమకు న్యాయం చేయాలని ఫాతిమా నగర్ జంక్షన్‌లో మృతురాలి బంధువులు ధర్నా చేసి భారీగా ట్రాఫిక్ జామ్ చేపట్టారు. పోలీస్ అధికారి కొడుకని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు.



# పరకాలలో విజయం బిజెపిదే



**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి**

**పరకాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

టిఆర్ఎస్ అరాచక పాలనకు విసుగెత్తిన ప్రజలంతా బిజెపికి ఓటు వేశారని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బిజెపి గెలుపుతో పరకాలను చక్కదిద్దుతామని బిక్షపతి హామీ ఇచ్చారు. శుక్రవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్‌రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి మాట్లాడుతూ పరకాలలో ఎమ్మెల్యేగా బిజెపి అంతిమ విజయం సాదిస్తుందని అన్నారు. అస్తవ్యస్తంగా పరకాలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా బిజెపి పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను వ్యతిరేకిస్తూ ప్రజలు మార్పు కోరు కుంటున్నారని ప్రజలంతా బిజెపి పార్టీని గెలిపించేందుకు కృషి చేశారని అన్నారు. ఆ పార్టీలు ఎన్ని జిమ్ముక్కులు చేసినా ప్రజలు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను నమ్మకుండా బిజెపి పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బిజెపి పార్టీ పుంజుకుందన్నారు. బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేసినా బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, దేవు సాంబయ్య, సిరంగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి పార్టీ గెలుస్తుందని, గెలవడంతోనే పార్టీలకతీతంగా పరకాల అభివృద్ధికి కృషి చేస్తుందని గుర్తు చేశారు.

## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి



**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

విద్యుద్ఘాతానికి గురై పాడిగేదె మృతి చెందిన సంఘటన మండలంలోని భూపతిపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో పోగుల కొండయ్యకు చెందిన పాడిగేదె శుక్రవారం ఉదయం మేత కోసం వెళ్లిన సమయంలో మార్గమధ్యంలో విద్యుత్ వైర్లు తగిలి విద్యుద్ఘాతానికి గురికాగా గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడిగేదె విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని భాధితుడు తెలిపాడు. కాగా విద్యుత్‌శాఖ నుండి ఆర్థికసాయం అందజేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యువకుడు ఆత్మహత్య

**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన మట్టెవాడ నవీన్ (25) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. నవీన్ గత కొన్ని సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్ వృత్తిలో కొనసాగుతున్నాడు. కాగా శుక్రవారం తన ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడడంతో గుర్తించిన స్నేహి తులు, కుటుంబ సభ్యులు స్థానిక అసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నవీన్ మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఆర్థిక సమస్యల నేపథ్యంలోనే జీవితంపై విరక్తి చెందిన నవీన్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా స్థానికులు భావిస్తున్నారు. నవీన్ మృతి పట్ల ఫోటగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేసారు. సర్పంచ్ రమేష్‌నాయక్‌తో పాటు పలువురు నవీన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వామ్మో.. వానారాలు..!



**- ఇళ్లలోకి చొరబడుతున్న వానరాలు**

**- బెంబేలెత్తుతున్న పరకాల పట్టణ వాసులు**

**పరకాల- ప్రభాతవార్త:**

వాన సైన్యం దాటికి పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు గుంపులు గుంపులుగా కోతులు ఇళ్లలోకి వసు తున్నాయని పలు కాలనీల వాసులు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. పరకాల పట్టణంలోని ఆకులవాడ రాంనగర్, వెల్లంపల్లిరోడ్డులో వానరాల సంచారం, వాటి ఆగడాలు అధికంగా ఉన్నాయని ఆ కాలనీ వాసులు చెప్తున్నారు. ఆదమరిచి ఇళ్ల తలుపులు తెరిచి ఉంచితే కోరులు నేరుగా ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఇళ్లలోని నిత్యవసర సరుకులు తినే పదార్థాలు పట్టుకోవడం... చెల్లాచెదురు చేయడం, అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే దాడి చేయడం చేస్తున్నాయని కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పరకాల పట్టణ ప్రజలు పురపాలక సంఘం అధికారులకు పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోలేదని వారు వాపోతు న్నారు. చిన్న పిల్లలు ఉన్న ఇళ్లలో అయితే తలుపులు, కిటికీలు మసివేసుకొని నాలుగు గోడల మధ్య బిక్కుబిక్కుమంటున్నారు. పట్టణం లో ఎవరైనా రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్నా వారివద్ద తినే పదార్థాలు ఉంటే వారిపై దూకి వాటిని పట్టుకుపోయిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వానరాల బెడద నుంచి తమను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చ

**- గెలుపై ఎవరి ధీమా వారిదే**

**- రంగంలోకి దిగిన బెట్టింగ్ రాయుళ్లు**

**- మండలాల వారిగా సర్వేలు**

**పరకాల- ప్రభాతవార్త:**

శాసన సభ ఎన్నికల సమయం ముగిసింది. అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలలో నిక్షిప్తమై ఉంది. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపోటములపై బేరీజు వేసుకుంటున్నారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజయావకాశాలు ఎవరికి ఉంటాయనే చర్చ రసవత్తరంగా సాగుతోంది. ఇదే అదనుగా బెట్టింగ్ రాయుళ్ల రంగంలోకి దిగారు. మండలాల వారిగా సర్వే రిపోర్టులు తెప్పించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఫలితాల వెల్లడికి మరో 24గంటల సమయం ఉండటంతో ఎక్కడ ఇద్దరు ముగ్గురు కలిసినా ఎన్నికల ఫలితాలపైనే చర్చ జరుగుతుంది. మరోవైపు బెట్టింగ్ రాయుళ్ల జోరుగా పందేలు కాసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ సారి పరకాల అసెంబ్లీ అభ్యర్థిగా ఎవరు నిలుస్తారనే చర్య నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. బిఆర్ఎస్ నుంచి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ నుంచి రేవూరి ప్రకాష్‌రెడ్డి, బిజెపి నుంచి డాక్టర్ కాళీ ప్రసాద్ తలపడ్డారు. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికి లోలోన కొంత ఫలితాలపై ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తుంది. కార్యకర్తలు, సన్నిహితులతో తమ ఫలితాలు ఎలా ఉండబోతున్నాయని ఆరా తీస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి నాయకులకు కలిసి ఎక్కడ తమకు ఎన్ని ఓట్లు వస్తాయనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. పోలింగ్ కేంద్రాల్లోని ఏజెంట్ల ద్వారా పోలింగ్ సరళిపై లెక్కలు వేస్తున్నట్లు సమాచారం. ఓట్ల లెక్కింపులో విజయం దక్కుతుందా అపజయం మూట కట్టుకోవాల్సి ఉంటుందా అన్న అంతర్మథనంలో నేతలు ఉన్నారు. అయితే బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ కాళీప్రసాద్ గట్టి పోటీ ఇచ్చారని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు పందెంరాయుళ్ల అభ్యర్థుల గెలుపోటములపై ప్రైవేటు వ్యక్తుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా మండలాల వారిగా సర్వేలు చేయిస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా పరకాల ప్రజలు ఈ సారి ఎవరికి పట్టం కడతారనే చర్చ మాత్రం జోరుగా సాగుతుంది.

## కుంకుమేశ్వర ఆలయంలో అన్నదానం



**పరకాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని శ్రీభవాని కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని పూజారి కోమాళ్ళపల్లి సంపత్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ప్రారంభం నుండి ఆలయంలో నిత్యం మహాఅన్నదాన కార్యక్రమాలను దాతల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. నిత్య అన్నదాన కార్యక్రమాలో భాగంగా శుక్రవారం బొజ్జం నర్సక్క ఆనందం దంపతులు అన్నదానం, అల్పాహార కార్యక్రమదాత భూషి భారతి-ప్రభాక్‌రెడ్డి దంపతుల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌తో పాటు ధర్మకర్తల మండలి ఆలయ వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధికి ఇప్పటికీ మందులేదు

-క్షణిక సుఖాల కోసం జీవితాలను కోల్పోవద్దు

-జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి, సీనీయర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి

-ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవంలో జడ్జీ సూచనలు



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవంను శుక్రవారం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్పోరేషన్ ఆఫీసులోని సమావేశ మందిరంలో జరిగిన ఈకార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి, సీనీయర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. మందులతో కొద్దిరోజులు బతకడం తప్ప ఎయిడ్స్‌కు పూర్తి నివారణ లేదన్నారు. నాగరిక సమాజంలో జీవిస్తున్న మనుషులుగా మనందరం కలిసి విచ్చలవిడి శృంగారాన్ని, అక్రమ సంబంధాలను రూపుమాపాలని జడ్జి పిలుపునిచ్చారు. ఎయిడ్స్ వ్యాధి సోకినా వారి వివరాలను గోప్యంగా ఉంచాలని, వారికి కావలసిన మందులను అందించాలని జడ్జీ వైద్యాధికారులకు సూచించారు. ఎయిడ్స్ వ్యాధిని రూపుమాపడంలో నిరంతరం సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను జడ్జీ అభినందించారు. వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, పర్విన్, డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్ కే.శ్రీదేవి, మారి స్వచ్ఛంధ సేవ సంస్థ ప్రతినిధి సదానందం, ఛైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది వెంకటస్వామి, డాక్టర్‌లు వాలంటీర్లు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు



గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండలకేంద్రంలో తెలంగాణ మలిదశ పోరాట తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ పోలీస్ కిష్టయ్య 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ముదిరాజ్ మహసభ మండల యూత్ అధ్యక్షుడు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముదిరాజ్ మహసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ హాజరై కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ..నిజామాబాద్ జిల్లా బిక్కనూరు మండలం సిపాయిపల్లికి చెందిన పుట్ట కొక్కుల కిష్టయ్య ముదిరాజ్ అన్యాయాల పట్ల తీవ్రంగా స్పందించే వారని, డిగ్రీ వరకు విద్యనభ్యసించి కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ ముదిరాజ్ ముద్దుబిడ్డ అని అన్నారు. ఈకార్యక్రమంలో బిసిసెల్ మండల అధ్యక్షుడు మాల భద్రయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్, బుద్ధారం కులపెద్ద మాల రవి, ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాల రమేష్, ముదిరాజ్ నాయకులు మల్లెవేన వేణు, మల్లెవేన రాజు, సారంగం, గుల్ల భద్రయ్య, సమ్మయ్య, గుల్ల రమేష్, రాజ్‌కుమార్, సురేష్, మాల సతీష్, పోలు దేవేందర్, మల్లెవేన రాకేష్, దుర్గయ్య, మల్లెవేన రమేష్, రాంబాబు, పోలు కుమార్, పిట్టల భాస్కర్, మాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా పూజలు



నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త

పట్టణంలోని 16వ రోజు అన్నదానంలో కేరళదేశి నివాసితుల జన్మదినం పెళ్లి రోజు జన్మదిన వేడుకలు శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో వ్యవస్థాపక చైర్మన్ ఉత్తమ సేవా అవార్డు గ్రహిత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా కార్యనిర్వాహణలో 23వ మండల పూజా మహోత్సవంలో భాగంగా 16వ రోజు అన్నదాతలుగా బండారుపల్లి చెంచారావు కళ్యాణి, మొదలగు శేషగిరిరావు, శేషాద్రి అమ్మ దంపతుల కుమారుడు నరేష్ భవ్య దంపతుల కుమారుడు దర్శన సాయి కేళ వాస్తవ్యులు, తక్కలపల్లి సత్యనారాయణ జయలక్ష్మి, తుమ్మ రమేష్ రజిత దంపతుల కుమారుడు సాయికిరణ్, బ్రాహ్మణపల్లి సుధాకర్ రమాదేవి దంపతుల కుమారుడు సుపాన్ సునీత, మల్యాల రాజు శ్రీలత, మల్యాల ప్రవీణ్‌కుమార్ సాగరిక, యశ్వంత్ పడిగల రమేష్, వాణి హైదరాబాద్ నివాసితులు పాల్గొనగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారికి పాలు చక్కెర, తేనె అష్టాభిషేకం దనాభిషేకంతో పూజలు నిర్వహించగా నైవేద్యంగా నాలుగు రకాల కూరగాయలు పిండి వంటలతో రుచికరంగా మాలాదార స్వాములకు పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్‌గుప్తా, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, పాలకుర్తి శ్రీనివాస్, భూపతి లోక్షనారాయణ, మిడిదొడ్డి బాబురావు, శింగిరికొండ రామ్‌రాజ్, శింగిరికొండ వేణు, గోపాల్‌గుప్తా, చిలువేరు వెంకటరాజ్యం సత్తెమ్మ, దొడ్డ వేణు, శ్రీరాం కిరణ్, గందం నరేందర్, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## నన్ను చంపేందుకు కుట్ర చేశారు

-40మంది ఒకేసారి దాడి చేయడం హత్యా రాజకీయమే

-నాకు ఏమైనా పూర్తి బాధ్యత వారిదే..

-గణపురం పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి

గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అనుచరులు నన్ను చంపాలని చూస్తున్నారని, అందులో భాగంగానే నిన్న లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లిల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నాపై పోలింగ్ కేంద్రంలో మూకుమ్మడి దాడి చేశారని గణపురం పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి అన్నారు. నిన్న పోలింగ్ సమయంలో మధ్యాహ్నం ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుచరులు 40మంది ఒకేసారి పోలింగ్ కేంద్రంలోకి చొరబడి దాడి చేశారని తెలిపారు. పోలీసులు, గ్రామ ప్రజల సహాయంతో నేను బయటకు రావడం జరిగిందని, సమయానికి మావాళ్లు రాకపోతే నన్ను చంపేవారని తెలిపారు. రాజకీయాల్లో నిస్వార్థ సేవ చేస్తున్న నన్ను చంపాలని చూసిన వారిని కఠినంగా శిక్షించాలని, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుల నుండి ప్రాణహనీ ఉంది కావున నాకు రక్షణ కల్పించాలని కోరారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మిరప పంటలో నష్టం వచ్చి చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై మండలంలోని ముచినిపర్తి గ్రామానికి చెందిన కంచు రాజ్‌కుమార్ అనే రైతు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడనీ గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ గత ఏడాది తన సొంత వ్యవసాయ భూమిలో మిర్చిపంట సాగు చేసినట్లు తెలిపారు. చీడపురుగు కారణం వల్ల మిర్చిపంటలో తీవ్రనష్టం జరిగినట్లు తెలిపారు. దీంతో మానసిక వేదనకు గురైన రాజ్‌కుమార్ పంట చేసే వద్దకు వెళ్లి గత నెల 18న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం హన్మకొండలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి తల్లి రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. మృతుడికి భార్య సరిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఘనంగా ఆర్టీసి కండక్టర్ కిష్టయ్య పదవీ విరమణ



నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభావార్త

ఆర్టీసి నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ సోమ కిష్టయ్య పదవీవిరమణ డిపో మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగింది. మహమూబాబాద్ జిల్లా కంబాలపల్లి గ్రామానికి చెందిన నర్సంపేట డిపో కండక్టర్ సోమ కిష్టయ్య- నీరజ దంపతులకు డీఎంకే ప్రసూనలక్ష్మి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కండక్టర్ జీవిత విశేషాలు, ఉద్యోగ జీవితం గూర్చి సహోద్యోగి గొలనకొండ వేణు రాసి తయారు చేయించిన బయోగ్రఫి జ్ఞాపికను డీఎం ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా కిష్టయ్య దంపతులకు అదజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం జె.భవాణి, సూపరిడెంట్ ఎంవిడి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరావు, బొడిగె రాజు, వేమునూరి గణేషన, మమేషన, జానీ, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనగడప పీహెచ్‌సీలో ఎయిడ్స్ డే




**చుంచుపల్లి, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** మండలంలోని పెనగడప పీహెచ్‌సీలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డేను నిర్వహించారు. సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నేహా అమ్రిన్, డాక్టర్ గీతామాధురిల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అందరూ కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఈవో, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆస్పత్రి సిబ్బంది, పీహెచ్‌సీ ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో ఎయిడ్స్‌డే




**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు, వలంటీర్లు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ నినాదాలతో ర్యాలీగా వెళ్లి సింగరేణి హెడ్డాఫీస్ వదనద మానవహారం చేశారు. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి నివారణలో ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ప్రిన్సిపాల్ శారద అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు సునీత, ఆశాజ్యోతి, సుమలత పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ఎయిడ్స్‌డే ర్యాలీ

**చంద్రుగొండ, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్లు తనూజ, డాక్టర్ వెంకట్ ప్రకాష్, డాక్టర్ ప్రవీణ్, ఎస్ఎన్ లక్ష్మీ ప్రసన్నల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ చంద్రకళ, ఫార్మాసిస్టు లక్ష్మీ, జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్లు ఇమామ్, పద్మ, ఏఎన్ఎంలు పద్మ, శ్రీదేవి, జ్యోతి, పుల్లయ్య, రాధ, జి.శాంతి, సుజాత, సక్కుబాయి, సునీత, చంద్రకళ, హెచ్ఏ శ్రీను, ఎల్‌టీ కిరణ్, సాయి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.




# సీపీఐ అభ్యర్థి గెలుపు ఖాయం

### - విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**చుంచుపల్లి, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, డాక్టర్ శంకర్ నాయక్, దేవీప్రసన్నలు అన్నారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీలో ఉన్న పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సీపీఐ పార్టీకి కేటాయించడం అందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పొంగులేటి శ్రీనివాసరావు సూచనల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తమ పార్టీ అభ్యర్థిగా భావించి పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ గత కొన్ని రోజులుగా పొత్తులో ఉన్న పార్టీల సమన్వయంతో పనిచేసి కూనంనేని విజయం సాధించే దిశగా పనిచేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీలో స్థానాలు గెలుచుకొని అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ సమావేశంలో గిడ్ల పరంజోనయతిరావు, రాజ్యలక్ష్మీ, పొలు, శివప్రసాద్, పెద్దబాబు, చిన్ని, సుందర్‌లాల్ కోరి, బలప్రసాద్ పాసి, పాల సత్యనారాయణ రెడ్డి, వనమా రాము, ఆయుబ్‌ఖాన్, కనకరాజు, చంద్రశేఖర్, రాం నాయక్, లక్ష్మణ్ అగర్వాల్, నిషేర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగి సతీమణి మృతికి టీబీజీకేఎస్ సంతాపం



**కొత్తగూడెం, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** టీబీజీకేఎస్ నాయకుడు శ్యాంబాబు సతీమణి జమున (55) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రామవరం ఎస్‌సీబీ నగర్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. ఆయన వెంట గౌస్, చిలక రాజయ్య, పోశం శ్రీను, భరత్, కవిరాజ్, రెహమాన్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## విజయం కాంగ్రెస్‌దే



**చంద్రుగొండ, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ మండల నాయకులు సారేపల్లి శేఖర్ అన్నారు. చంద్రుగొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగి పోయారని, ఈ క్రమంలోనే మార్పు కోరుకున్నారని అన్నారు. పార్టీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే, రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు విశ్వసించారన్నారు. పలు సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలు కాంగ్రెస్ పార్టీ గెలుపును సూచిస్తున్నాయన్నారు. రాత్రి వరకు క్యూలైన్‌లో నిల్చొని మరీ ప్రజలు ఓటు వేశారని ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పాఈర్ట నాయకులు బానోత్ రాముడు, ఎండీ జాకీర్, బీలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


# చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సహాయం



**చంద్రుగొండ, డిసెంబర్ 1 – ప్రభాతవార్త:** మండల కేంద్రం చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 ఏడాది పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి స్నేహితుడికి శుక్రవారం రాత్రి ఆర్థిక సాయం అందించారు. చంద్రుగొండలో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఎం. ఉమామ హేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గుర య్యాడు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న అతడి స్నేహితులు సమాచారం తెలుసుకొని అతడికి వైద్య సదుపాయం కోసం రూ.35 వేలు ఆర్థికం గా సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కడియాల నాగేశ్వరరావు, ఎండీ రఫీక్, దారా రమేష్, వేణు పాల్గొన్నారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**-నర్సంపేటలో జెండా ఎగురవేసేది ఎవరో**



**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

ఎంతో ప్రతిష్టాత్మకంగా ముగిసిన శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట అభ్యర్థులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి నర్సంపేట గడ్డపై ఏ పార్టీ జెండా ఎగురుతుందో మరో కొన్ని గంటల్లో తేలనుంది. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటగా నిలిచిన నర్సంపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టు యోదుడు స్వర్గీయ మద్దికాయల ఓంకార్ వరుసగా ఐదు సార్లు గెలుపొంది అసెంబ్లీ టైగర్‌గా పెరుగడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాడు ఓటును అమ్ముకునే సంస్కృతి ఉండేది కాదు భూర్జువ పార్టీల ఆదిపత్య ఎప్పుడైతే నియోజకవర్గంలో పాగా వేసాయో అప్పటి నుండి ఓటుకు నోటు ప్రక్రియ కొనసాగుతుంది. 1972 నుంచి 94 వరకు ఓంకార్‌ను ప్రజలు గెలిపించుకున్నారు. 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసిన రేవూరి ప్రకాష్‌రెడ్డి అప్పుడు ఓటుకు రూపాయలు 50 ఇచ్చాడనే ఆరోపణలు ఉన్నాయి. ఆ తదుపరి, 1999, 2004, 2009, 2014, 2018 వరకు ఓటు వేయించుకోవాలంటే అభ్యర్థులకు భారంగా మారి మధ్యం, డబ్బులు రోజు రోజుకు ఏరులై పారుతూనే ఉన్నాయి. తాజాగా జరిగిన ఎన్నికల్లో డబ్బుల ప్రభావం విపరీతంగా పెరిగిపోయింది. ఒక్కో ఓటుకు రూపాయలు 500 నుంచి 1500వరకు ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. రోజు రోజుకు అభ్యర్థులకు ఆర్థిక భారం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. ఓటరు మాత్రం డబ్బులకు లాలూచి పడి తన ఓటును అమ్ముకుంటూనే ఉన్నారు. గెలుపొందిన అభ్యర్థులు ఎంత నీతి మంతులు అయినా నియోజకవర్గ అభివృద్ధికి ఎంత పాటుపడిన కోట్ల విలువ చేసే పనులు చేసినా ఓటును కొనుక్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. హోరాహోరి ప్రచార కార్యక్రమాలకు చేస్తున్న ఖర్చు ఎంతో భారంగా మారుతున్నప్పటికి ఓటు కోసం, డబ్బులు ఇవ్వక తప్పడం లేదు. దీంతో అభ్యర్థులకు కోట్ల కొలది డబ్బులు ఖర్చు అవుతున్నాయి. అయినప్పటికి పార్టీల ఆధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బహుజన సమాజ్ పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీతో పాటు మరికొంత మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. ప్రధానంగా నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే పోటీ నెలకొంది. నియోజకవర్గంలో రెండులక్షల 32వేల ఓట్లు ఉండగా గురువారం జరిగిన పోలింగ్‌లో 87.88 శాతం పోలింగ్ నమోదైంది. ఈ లెక్కన మొత్తం 2,04011 ఓట్లు పోలయ్యాయి. అయితే ఓట్లన్ని ఈవిఎంలలో భద్రంగా ఉన్నాయి. రేపు లెక్కింపు ఉండనుండగా అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో ఓ పార్టీ అభ్యర్థి ఓటుకు ఐదు వందలు ఇచ్చాడనే వాధనలు ఉండగా మరో అభ్యర్థి ఓటుకు రూ.1500 పంచాడనే చర్చ జోరుగా కొనసాగుతుంది. ప్రస్తుతం జరిగిన ఎన్నికలకు ముందు కొద్ది రోజుల నుంచి రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, మార్పు కోరుకునే వారంతా కాంగ్రెస్ పార్టీనే గెలిపిస్తారనే విస్తృత ప్రచారం జోరుగా కొనసాగింది. ఈ క్రమంలో నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డి బరిలో నిలువగా బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డి భరిలో నిలిచారు. 2014 ఎన్నికలలో మాధవరెడ్డి స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన తిరిగి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2018 ఎన్నికల్లో వీరిద్దరి మధ్యనే ప్రధాన పోటీ ఉండగా బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటిచేసి పెద్ది సుదర్శన్‌రెడ్డి 16500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుతం వీరిద్దరి మధ్య హోరాహోరి పోటి నెలకొనడంతో ఎవరి ప్రయత్నాలు వారు చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిట్ పోల్ సర్వేలు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందనే ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో నర్సంపేటలో డబ్బు గెలుస్తుందా. మార్పుకు ప్రజలు పట్టం కడుతారా అనే చర్చ విస్తృతంగా కొనసాగుతుంది. ఏదేమైనా మరికొన్ని గంటల్లో అభ్యర్థుల భవితవ్యం బయటపడనుండగా గెలుపు ఎవరిదో వేచి చూడాల్సిందే.

## తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య ఆశయాలను కొనసాగిద్దాం



**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కృషయ్య ముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దామని బీసీఎస్పి రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు డాక్టర్ గుండాల మధన్‌కుమార్ అన్నారు. కృష్ణయ్య 14వ వర్ధంతి సందర్భంగా బీఎస్పి నర్సంపేట క్యాంపు కార్యాలయంలో పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మధన్‌కుమార్‌మాదిరాజ్ అన్నారు. పోలీస్ కృష్ణయ్య తొలి అమరుడు అనే గౌరవాన్ని దక్కకుండా కేసిఆర్ కుటుంబం అడ్డు, రానున్న బహుజన రాజ్యంలో పోలీస్ కృష్ణ గారి కుటుంబాన్ని తగిన గౌరవాన్ని తగిన సహాయాన్ని అందిస్తామని అన్నారు. పోలీస్ కృష్ణయ్య ఆశయాలు అమలయ్యే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణ కోసం అమరులైన 1200 మంది కుటుంబ సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ఉద్యమకారులకు ఆర్థిక సహాయంతో పాటు వారిపై ఉన్న కేసులను ఎత్తివేసే విధంగా పోరాటం చేస్తామని అన్నారు. వారి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంబంధించిన పోరాట యోధులకు గౌరవించి వారి ఆశయాలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తుందన్నారు. డివిజన్ అధ్యక్షులు బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, మహిళా కన్వీనర్ గాదం స్వప్నయాదవ్, బీఎస్పి నాయకులు ఒంటేరు రాములు, తనువుల శ్రీకాంత్, వెండికుమార్, నగేష్, లక్కస్వామిముదిరాజ్, బస్సు అశోక్, మాధవి, భారతి, రాకేష్, క్రాంతి, ముద్రబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**చెన్నారావుపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణంలో వైద్యాధికారిని మాట్లాడుతూ ఈ వ్యాది అంటు వ్యాది కాదని అంటించుకునే వ్యాది అన్నారు. నాటికి నేటికి ప్రజలు వ్యాది పట్ల చైతన్యవంతం అయ్యారన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకొని సలహాలు పాటించాలన్నారు. ఏయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలన్నారు. వ్యాదిసోకిన ఆందోళన చెందవద్దని సకాలంలో చికిత్స పొంది మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, సూపర్‌వైజర్ రామ్మేల్, స్టాఫ్ నర్సు స్వరూపరాణి, సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, సార్య, కవిత, పుష్ప పాల్గొన్నారు.

**జయముఖి కళాశాల ఆధ్వర్యంలో..**

కాగా స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఫార్మసి కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, బ్యానర్లు చేబూని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి, అధ్యాపకురాలు శ్వేత, ప్రోగ్రాం ఆఫీసర్ అశ్విన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## దాడిచేసిన వారిపై కేసు నమోదు

**నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

దాడి చేయడానికి యత్నించిన కొంత మంది వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని రెడ్లవాడ గ్రామంలో శుక్రవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పోలింగ్ రోజు గురువారం రెడ్లవాడ గ్రామంలోని 262 పోలింగ్ బూత్ వద్దకు పర్యవేక్షణ నిమిత్తం వచ్చినప్పుడు అక్కడ ఉన్న ఆవుల శ్రీనివాస్, దూదిమెట్ల రాజు, దూదిమెట్ల కొమురయ్య, గుండెబోయిన దేవేందర్, సుంకరబోయిన రాజశేఖర్, రావుల వేణు, బాదవత్ సూర్య, మాలోతు వెంకన్న కొందరు వ్యక్తులు ఎలక్షన్ ఏజెంట్ అయిన పెద్ది స్వప్నను పోలింగ్ స్టేషన్‌లోనికి పోనివ్వకుండా అడ్డుకొని దాడి చేశారు. కాగా ఇట్టి ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ జానీపాషా పేర్కొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం




**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

మనం చేసే రక్తదానం ఆపద సమయంలో మరొకరికి ప్రాణదానం అవుతుందని ఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు ఎర్రబోయిన రాజేష్, స్వయం కృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌లు అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణ డఫోడిల్స్ హైస్కూల్‌లో మెగా రక్తదాన శిబిరంను పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో మొగిళిచర్ల రాముసేవక్ 12వ సారి రక్తదానం చేశారు. వారిని పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ప్రశంస పత్రంతో పాటు టిఫిన్ బాక్స్ అందించి అభినందించారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నెక్కొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన 2004-2005 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు అందరు తమ స్నేహితుడు అయినా మాలోతు స్వామి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపుతూ వారి కుటుంబానికి ఆర్థిక పరిస్థితుల దృష్టా మిత్రుల బృందం ఆర్థిక సహాయంగా యాభై వేల రూపాయలు కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, సర్పంచ్, డా. రఘుమోహన్, శ్రీను, రమేష్, రాజశేఖర్, రవి, రంజిత్, రవీన్, రఘు, అళ్వార్, అశోక్, వెంకటేష్, సృజన శ్రీకాంత్ మిత్రబృందం ఉన్నారు.

## సాగర్ కుడికాలువ నుంచి ఏపి నీరు తీసుకోవడం ఆపాలి: కెఆర్ఎంబి

*నాగార్జునసాగర్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

నీరు తీసుకోవడం ఆపాలని ఏపి ప్రభుత్వాన్ని కృష్ణా బోర్డు (కెఆర్ఎంబి) ఆదేశించింది. ఈ మేరకు ఏపి జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శికి కెఆర్ఎంబి సభ్య కార్యదర్శి లేఖ రాశారు. అక్టోబర్ నెల కోసం అడిగిన 5 టిఎంసిల నీటిలో ఇప్పటికే 5.01 టిఎంసీలనీటిని విడుదల చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ 30వ తేది తర్వాత నీటి విడుదలపై ఏపి ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడు విడతల్లో నీటి విడుదలకు నిర్ణయం తీసుకున్నట్లుగా కెఆర్ఎంబి తెలిపింది. 2024 జనవరి, ఏప్రిల్‌లో నీరు విడుదల చేయాల్సి ఉందని కెఆర్ఎంబి వివరించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టునుండి ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం సరైంది. కాదని కెఆర్ఎంబి వివరించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద భారీగా పోలీసులును మోహరించారని తెలంగాణ ఫిర్యాదు చేసినట్టుగా కెఆర్ఎంబి తెలిపింది. అంతేకాదు నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఆక్రమించారని కూడా ఫిర్యాదు చేసిన విషయాన్ని కెఆర్ఎంబి వివరించింది. వెంటనే అటువంటి దుందుడుకు చర్యలు నిలిపి వేయాలని ఏపిని కోరింది. తక్షణం తమ ఆదేశాలు పాటించాలని కోరింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాలరూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ శుక్రవారం ఆ గ్రామంలోని మల్లేష్ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుక్కంటి సత్తిరెడ్డి, నాయకులు కొంపల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, మాంకాల లింగయ్య, అంశల సత్తయ్య, కంచుకొమ్ముల శ్రీను, పబ్బు గిరి, ఖాజాపాషా, మాస రమేష్, మేడి రాములు, జనగాం సత్తయ్య, మాంకాల నర్సింహ్మా, అంతటి రవితేజ, మేడి లింగయ్య వడ్డేపల్లి శివప్రసాద్, బైకాని స్వామి తదితరులు ఉన్నారు.

## గొంగిడి మహేందర్‌రెడ్డిపై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

*ఆలేరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కొలనుపాక గ్రామంలో పోలింగ్ పర్యవేక్షణలో బాగంగా దాడిపై తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే దాడులకు పాల్పడుతూ గుండాలగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఆలేరు గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని బీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, ఏఎంసీ డైరెక్టర్ కోరుకొప్పుల కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడాల బాను, టంగుటూరు ఉపసర్పంచ్ రామన్, కొల్లూరు గ్రామశాఖ అధ్యక్షులు పాపిరెడ్డి, రచ్చరామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో బిఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడి కాంగ్రెస్ దౌర్జన్యానికి నిదర్శనం

...ఒక ఊరినుండి వెళ్లి మరో ఊరిపై దాడి చేయడం సరైందికాదు

... కాంగ్రెస్ నేత జాలే నరసింహారెడ్డి కొంతమందికి మందు తాపించి ,సర్పంచ్‌పై హత్యాయత్నం చేశారు

......ఇది నీచమైన సంస్కృతి

..గ్రామంపై దాడి చేయడంతో గ్రామస్తులు సర్పంచ్‌ను కాపాడుకున్నారు.

...కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారంలో మాట్లాడిన మాటలు నిజం చేస్తున్నారు.

...మొగడిని కొట్టి మొగసాల ఎత్తినట్లు కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ మాట్లాడుతున్నాడు

....బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*దేవరకొండ,1డిసెంబర్,ప్రభాతవార్త:*



చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ , కార్యకర్తలపై జరిగిన దాడి కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యానికి నిదర్శనం అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎవరైనా తప్పు చేసిన, ఆవేశ పడుతున్న నాయకులకు సర్ది చెప్పాలి,సరి చేయాలి కానీ కాంగ్రెస్ నైజం రౌడియిజం అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారన్నారు. మొగడిని కొట్టి మోగసాల ఎత్తినట్లు కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన నేత జాలే నరసింహారెడ్డి కొంతమందికి మందు తాపించి సర్పంచ్‌పై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ వ్యక్తి జాలె తిలక్ అనుచరులతో గ్రామంపై దాడి చేయడంతో కోరుట్ల గ్రామస్తులు సర్పంచును కాపాడుకున్నారని తెలిపారు.ఒక ఊరినుండి వెళ్లి మరో ఊరిపై దాడి చేయడం సరైన విధానం కాదన్నారు. ఇలాంటి నీయమైన సంస్కృతి ఎప్పుడూ చూడలేదని , కాంగ్రెస్ అభ్యర్థి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ , ఆ మాటలు నిజం చేస్తున్నారని మండిపడ్డారు.మా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తిరగబడితే అన్ని గ్రామాలలో మీకు తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నాయకులను , కార్యకర్తలను హెచ్చరించారు.రేపటినుండి కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దాడులు పెరుగుతాయని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు , ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ఫామ్ హౌస్ పాలన పోయి ప్రజాస్వామ్యం పాలన వస్తుంది

*కేతేపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో మూడవ తారీఖు నాడు ఫామ్ హౌస్ పాలన పోయి ప్రజాస్వామ్య పాలన వస్తున్నదని టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రజాస్వామ్య పాలనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మిత్రపక్షాలకు, రాష్ట్ర రైతాంగానికి యువతకు, ఉద్యోగ కార్మిక కర్షకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత పది సంవత్సరాలనుండి యువతకు ఉద్యోగాలు రాక తీవ్ర నిరాశకు గురైనారు. రైతులకు పంట నష్టం పరిహారం రాక, రుణమాఫీ కాక, నకిలీ విత్తన పురుగుమందులతో సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు ఫామ్ హౌస్‌పాలన పోయి ప్రజాస్వామ్య పాలన వస్తున్నందున తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలుల్లోకి తెస్తుంది.

## ఈనెల 4న మండల సర్వసభ్య సమావేశం: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఈనెల 4న ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానికంగా అమె మాట్లాడుతూ సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు శాఖ నివేదికలతో సకాలంలో హాజరుకావాలన్నారు.

## పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు : భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తనకు ఎన్నికల్లో ప్రచారంతో పాటు ఈనెల 30న నిర్వహించిన ఎన్నికల్లో తమ వెన్నంటి అన్ని విధాలుగా సహకరించిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులతో పాటు పార్టీ శ్రేణులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. అహోరాత్రులు నిద్రహారాలు మాని నా కోసం పనిచేసిన కార్యకర్తలతో పాటు ఓటర్ల అందరికి దన్యావాదులు తెలిపారు.

## ఎయిడ్స్ మీద ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

–డాక్టర్ లక్ష్మీప్రసన్న

*అనంతగిరి ప్రభాతవార్త:*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని అన్నారు. సురక్షితం కాని లైంగిక సంపర్కం వలన, సురక్షితం కాని రక్త మార్పిడి వలన ఎయిడ్స్ వ్యాధి వస్తుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిని ద్వేషించాలి కానీ, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులని కాదని కోరారు. ఎవరైనా హెచ్ఐవీ వైరస్ వ్యాధి బారిన పడితే ఎఆర్‌టీ సెంటర్‌లో మందులు వాడి జీవత కాలం పెంచవచ్చునని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందరూ ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎయిడ్స్ మహమ్మారి నిర్మూలన కొరకు సమాజం సంఘటితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యాధికారులు డాక్టర్ హరినాథ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, రత్న మేరీ, పబ్లిక్ హెల్త్ నర్స్ కళావతి విజయకుమార్ శ్రీదేవి, శైలజ మహేష్ మంజుల, రాధా, మంగ మహేశ్వరి, గీత పద్మావతి రమాదేవి జ్యోతి శైలజ రమ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఎయిడ్స్ దినోత్సవం

<u>మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త</u>

జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటి పరిధిలోని ఐఎంఏ హాల్ పత్తిపాక రోడ్డులో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బిందుశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అంబరీష పాల్గొని మాట్లాడుతూ లెట్ కమ్యూనిటీస్ లెడ్ అనే నినాదంతో ఎయిడ్స్ దినోత్స వాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ ఆర్థికసంవత్సరంలో హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం జరుగగా తల్లికి, బిడ్డకు మందులు అందించడం జరిగింద న్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 3770మంది సుఖ వ్యాదులు సోకిన వారిని గుర్తించి చికిత్స అందించడం జరిగిందని అదేవిధంగా జిల్లాలో ఆర్థికసంవత్సరంలో 1415యూనిట్ల రక్తం సేకరించి వినియోగించినట్లు తెలిపారు. జిల్లాలో 17రక్తదాన శిభిరాలు నిర్వహించి 670యూనిట్ల రక్తం కూడా సేకరించడం



జరిగింద న్నారు. జిల్లాలో అన్ని డిగ్రీ, జూనియర్ కళాశా లలో రెడ్ రిబ్బన్ క్లబ్‌లను స్థాపించి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించామన్నారు. ప్రమాధకర గ్రూపులైన స్వలింగ సంపర్కులు, ఫిమేల్ సెక్స్‌వర్కర్స్, వలస కార్మికులు, ఆటోడ్రైవర్లు హెచ్ఐవికి గురికాకుండా వారి ద్వారా ఇతరులకు వ్యాపించకుండా మూడు స్వచ్ఛంద సేవా సంస్థలు జిల్లాలో పనిచేస్తున్నాయని హెచ్ఐవి ఉన్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయసేవా సంస్థ సహాయంతో హెచ్ఆర్జిఎస్‌కు 10కేజిల బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి ఉత్తమ సేవలు అందించిన వైద్యాధి కారులకు, ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రశాంసా పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకట్రాములు, ఆర్ఎంఓ వైదేహి, డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, ప్రోగ్రాం ఆఫీసర్‌లు సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రెడ్‌క్రాస్ చైర్మన్ వరప్రసాద్, ఐఎంఏ ప్రసిడెంట్ డాక్టర్ నెహ్రూ నాయక్, విజయ్‌కుమార్, శ్రావణ్, రవీందర్‌రావు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, కెవి రాజు, మంగమ్మ, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో గోల్‌మాల్..!

**-బస్తాకు రెండుకేజీల చొప్పున తూకంలో తేడా**
**-సెంటర్ నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల ఆందోళన**

<u>రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :</u>

మండలంలోని కుసుంబాయి తండాలో కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహ



కులు తూకంలో బస్తాకు రెండుకిలోల చొప్పున గోల్‌మాల్ చేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రైతులు విలేకరులతో మాట్లాడుతూ కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కుసుంబాయి తండాలో దసరా పండుగ సమయంలో వరిధన్యాం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. అప్పటి నుంచి రైతుల వద్ద నిర్వాహకులు వరిధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఐతే గత రెండురోజుల క్రితం కొంతమంది రైతులకు చెందిన వరిధాన్యాన్ని బస్తాలలో నింపి నిర్వాహకులు బస్తాకు 41కేజీల చొప్పున తూకం



వేయడం జరిగిందన్నారు. నిర్వా హకులు వేసిన తూకం బస్తాలపై అను మానం వచ్చిన రైతులు శుక్రవారం అందులో ఒకరైతు కు చెందిన ధాన్యం బస్తాలను కొన్నింటిని తీసుకొని వేరొక చోట తూకం వేయగా 42కేజీల 950 గ్రాములుగా చూపిస్తుండడంతో వారు మోస పోతున్నట్లు గుర్తించారు. వరిధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు బస్తాకు రెండుకిలోల చొప్పున తూకంలో మోసం చేస్తుండడంతో రైతులంతా కలిసి శుక్రవారం ఆందోళనకు దిగారు. ఒకబస్తాకు 2కేజీలు అంటే ఒక లారీలోడ్ ఐతే సుమారు 600బస్తాల వరకు ఉంటుందని, రైతులనుంచి కొనుగోలు చేసిన ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని నిర్వాహకులు వేరొక సంబ ంధిత వ్యక్తులపేరు మీద ట్రాక్‌షీట్ రాసి మిల్లర్లతో కుమ్మక్కై లారీలోడ్‌కు రూ.26,436 వరకు రైతులను మోసం చేస్తున్నట్లు రైతులు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభ మైన నాటినుంచి ఇవనపటివరకు 24లారీల వరి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించినట్లు రైతులు తెలిపారు. దీన్నిబట్టి రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వరి ధాన్యంలో నిర్వహకులు తూకంలో ఎంత మోసం చేస్తున్నారో అధికారులు గుర్తించి నిర్వా హకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం రైతులకు శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేస్తున్నట్లు రైతులు భూక్య మాన్‌సింగ్, బానోతు చంద్రు, ధరావత్ సునీత, వాంకుడోతు అనిత, భూక్య మంగమ్మ, భూక్యరమేష్, బానోతు శ్రీను, మాలోతు బిచ్చ, బానోతుసంజీవ, బానోతు తరుణ్, బానోతు రమేష్ తెలిపారు.

# హెచ్ఐవి నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయం

<u>ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్,</u>

వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ యార్డులోని రిసెప్షన్ సెంటర్లలో వివిధ ప్రాంతాల నుంచి స్వీకరిస్తున్న పోలింగ్ మెటీరియల్ ఈవిఎం వివి ప్యాట్‌లను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏనుమాముల మార్కెట్ యార్డులోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన వేరువేరుగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లలో స్వీకరిస్తున్న పోలింగ్ సామాగ్రి అయిన ఈవిఎంలు, వివి ప్యాట్‌లను పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ధృవీకరణతో నిర్ధేశించిన సర్టిఫికెట్లతో ఏర్పాటు చేసిన 17 కౌంటర్లలో సమర్పించా లన్నారు. వరంగల్ తూర్పు వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలు, పోలింగ్ సామాగ్రి రిసెప్షన్‌లో స్వీక రించిన తదుపరి మార్కెట్ యార్డులోని యా గోడౌన్లలో తగిన పోలీసు భద్రత మధ్య భద్రపరిచి సీల్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా నర్సంపేట నియోజక వర్గానికి సంబం ధించిన ఈవిఎంలు నర్సంపేట



మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సెంటర్లలో స్వీక రించడం జరుగు తుందని అది పూర్తి అయిన తదుపరి సీల్‌వేసి తగిన పోలీసు భద్రత మధ్య ఏను మాముల మార్కెట్ యార్డులోని గోడౌన్‌ను తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే రోలు, మహమ్మద్ ఇక్బాల్, విజయ్ కుమార్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## అనసూయ మృతి పార్టీకి తీరనిలోటు

<u>కేసముద్రం రూరల్,డిసెంబర్1,ప్రభాతవార్త</u>

సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నాయకురాలు బొమ్మనబోయిన అనసూయ మృతి పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని దనసరి గ్రామంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల అభ్యునితికై నిరంతరం పాటుపడిందన్నారు. ఆమె జీవితం మొత్తం పార్టీకే అంకితమి చ్చిందన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సంతాపసభలో గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, మైస శ్రీనివాస్, తిరుపతమ్మ, జానకి, లక్ష్మక్క, కొత్తపల్లి రవి, నందగిరి వెంకటేశ్వర్లు, ఎస్.కె బాబు, లింగన్న, సాయిలు, రమేష్ పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శుక్రవారం పూజలు

**-లలిత నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో మహిళలకు వాయినాల సమర్పణ**
**-దీప దానాలు చేసిన మహిళలు**
**-భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

<u>గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త</u>



మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రారంభించగా అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అదేవిధంగా పరకాల లలిత నర్సింగ్‌హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు వాయినాలు సమర్పించారు. అనంతరం మహిళలు దీపదానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడి, రావి, ఉసిరి, మారేడులను నాగదేవుని పుట్టవద్ద దీపాలను వెలిగించారు. అనంతరం అర్చకులు నరేష్ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

## వీరారెడ్డిని పరామర్శించిన గండ్ర సత్యనారాయణ రావు

<u>గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త</u>



గణపురం మండలంలోని కర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రంలో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జరిగిన దాడిలో లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకుడు వీరమల్ల వీరారెడ్డి భూపాలపల్లిలోని స్మార్ట్‌కేర్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రికి వెళ్లి వీరారెడ్డి ఆరోగ్య వివరాలను డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. ఈపరామర్శ కార్యక్రమంలో జిఎస్సార్ వెంట లక్ష్మారెడ్డిపల్లి సర్పంచ్ ఒద్దుల విజయ-అశోక్ రెడ్డి, నాయకులు వీరమల్ల సంపత్ రెడ్డి, మామిడాల విజయ్ కుమార్, మొగిలి శంకర్, మొలుగూరి రాజు తదితరులు ఉన్నారు.

## గని ప్రమాదంలో కార్మికునికి గాయాలు

<u>భూపాలపల్లి, డిసెంబర్01, ప్రభాతవార్త</u>



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో శుక్రవారం జరిగిన గని ప్రమాదంలో జనరల్ మజ్దూర్ చిట్యాల ప్రవీణ్ గాయపడ్డాడు. శుక్ర ^వారం మొదటి షిఫ్టుకు హాజరైన ప్రవీణ్ మ్యాన్‌రైడింగ్ వద్ద యాక్టింగ్ ఆపరేటర్ 8వ లెవల్‌లో కుర్చిలు వేసూ తీస్తున్న క్రమంలో చేతికి గాయమైంది. వెంటనే అతన్ని మంజూర్‌నగర్ సింగరేణి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించిన అనంతరం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.

# హెచ్ఐవి నియంత్రణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర గణనీయం

ప్రభాతవార్త- సుబేదారి:

హెచ్ఐవి నియంత్రణలో అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముఖ్య పాత్ర పోసిస్తున్నాయని అదనపు జిల్లా వైద్య అధికారి డా.బి. సాంబ శివరావు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినము సందర్భంగా కంట్రోల్ సొసైటి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, హనుమ కొండ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్ర మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాల యంలోని సమావేశ మందిరంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హెచ్ఐవి నియంత్రణలో అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముఖ్య పాత్రపోషిస్తున్నాయని వ్యాదిగ్రస్తులకు కావాల్సి న వైద్యపరమైన సదుపాయాలను అందిస్తామని వారి ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతామన్నారు. హెచ్ఐవి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుందని అవి అసురిక్ష లైంగిక సంబందాల ద్వారా, కలుషి తమైన సూదులు, సీరంజీల ద్వారా, కలుషి తమైన



రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకుతుందని కావున ప్రతి గర్భిణీ స్త్రీకి సాదారణ పరీక్షలతో పాటు నియంత్రణలో భాగంగా గురువారం అడల్ట్ ఫ్రెండ్లీక్లీనిక్స్, మొబైల్ హెల్త్ క్లినిక్స్, కౌమార దశలో గల బాల, బాలికలకు ఔట్‌రీట్ క్యాంప్ నిర్వ హించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.మధన్ మోహన్ రావు, అదనపు జిల్లా వైద్యా ధికారి స్వాగత ఉపాన్యాసం చేస్తూ జిల్లాలో జరుగుతున కార్యక్రమాల వార్షిక నివేదికను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటి డీఎంహెచ్‌వో డా.యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డా.ఉమాశ్రీ, డా.వాణిశ్రీ, డా.హిమబిందు, రవీం దర్, కరుణమైత్రి, సొసైటి జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, పరిపాలనాధికారి చంద్రకళ, డాప్కో మేనేజర్ స్వప్న, మాధురి, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమారి, హెచ్ఈఈవో చంద్రశేఖర్, హెచ్ఈవో సందెల శ్రీనివాస్, డిప్యూ టీ డెమో ప్రసాద్, డాప్కో సిబ్బంది రమేష్, కమలాకర్, కరుణమైత్రి రుద్రమదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## మొదటి పేజి తరువాయి

ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధజత ఎన్నికల నోడల్ అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించి మాట్లాడారు. రేపు ఉదయం 8గంటలకు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో మినీ ఫంక్షన్ హాల్ నందు భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. స్ట్రాంగ్‌రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు ఇవియం యంత్రాల తరలింపు ప్రక్రియ, సీసీటీవి కెమెరాలలో రికార్డు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ నిర్వహణలోని ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల ఫలితాల వెల్లడి సమయంలో పోటీ తీవ్రత ప్రకారం రికౌంటింగ్ కోరే అవకాశం ఉంటుందని, అప్పుడు పాటించాల్సి న నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్ల వివరాలు చూపించి, తరువాత అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు అందరికీ స్పష్టంగా తెలిసేలా చూపించాలని, ఆ వివరాలను పక డ్బందీగా నమోదు చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుట్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3రిజర్వ్ బృందాలు, 3పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని, భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 23రౌండ్లు ఎన్నికల కౌంటింగ్ ఉంటు



ందని, 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5ఈవిఎంలను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి, వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు చేయడం జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ హాల్లో అధికారులు సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహ రించాలని, ఎటు వంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాం తంగా లెక్కింపు ప్రక్రియ పక డ్బందీగా నమోద య్యేలా చూసు కోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. వివిప్యాట్ స్లిప్పుల లెక్కింపు అప్రమత్తంగా చేయాలని, అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్‌లలో భద్రపర్చి సీల్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ప్రక్రియ మొత్తం వీడియో గ్రాఫీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత ఆ రౌండ్‌లో ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్ల వివరాలను ఎన్నికల కమీషన్ నిర్దేశించిన పోర్టల్‌లో నమోదు చేసి రిటర్నింగ్ అధికారికి అందించాలని, కంట్రోల్ యూనిట్లు ఓపన్ కానీ పక్షంలో రిటర్నింగ్ అధికారికి వెంటనే సమాచారం అందించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్‌ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వ హించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భూపాల పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సకాలంలో కౌంటింగ్ పూర్తయ్యే విధంగా సిబ్బంది ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



అనంతరం కలెక్టర్ ఎస్పీతో కలిసి కౌంటింగ్ కేంద్రంను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారి రమాదేవి, భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, డిపిఆర్ఓ శ్రీధర్, ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిజ్ఞ...

టేకుమట్ల, డిసెంబర్ 01, ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా వైద్య సిబ్బందితో శుక్రవారం డాక్టర్ ఆశాజ్యోతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశాజ్యోతి డిసెంబర్ 01 ఎయిడ్స్ దినోత్సవం కనుక హాస్పిటల్‌కి వచ్చిన పేషెంట్లకు, వైద్య



సిబ్బందికి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ అస్మ ఫాతిమా, పిహెచ్‌సి సిబ్బంది ఎల్‌టి బుచ్చిబాబు. విద్యాసాగర్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సతీష్, ఎఎన్ఎం రాజేశ్వరి, లావణ్య, ఆశా కార్యకర్తలు తిరుమల, కోమల, రామా, పావని, సరిత, పిహెచ్‌సి సిబ్బంది లక్ష్మి, సారయ్య, కృష్ణ, స్వామి, రోగులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

### ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్01, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న ముల్కల మోహన్ శుక్రవారం పదవి విరమణ చేయగా వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పదవి విరమణ చేసిన మోహన్ దంపతులను ఏఐటియుసి బ్రాంచీ సహాయ కార్యదర్శి ఆసీఫ్‌పాష. జి తిరుపతి, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు యు కుమారస్వామి, సత్తి, రమేష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, యాదగిరి, చంద్రయ్య, సమ్మిరెడ్డి, సాంబయ్య, బండారి తిరుపతి, సంపత్ తదితరులు పాల్గోన్నారు..

### వరిగడ్డిని కాల్చోద్దు కంపోస్టు చేయండి

రాయపర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



రైతన్నలారా మీ విలువైన నేల సంపదను ఇలా గడ్డి కాల్చడం ద్వారా భూమిలోని కణజాలు, లవణాలు ఈ గడ్డిని కాల్చడం ద్వారా పాడైపోతాయని నెల నిస్సారమవుతుందని వాతావరణ ఉద్యమకారులు రావుల భాస్కరరావు రైతన్నలు కోరారు. పంట పొలాలను సందర్శిస్తూ రైతన్నలతో మాట్లాడుతూ కేవలం రెండు మూడు పంటలు ఇలా వరిగడ్డిని కాల్చడం ద్వారా పూర్తిగా నెల నిస్సారమైపోయి పంటలు పండడానికి అనుకూలంగా ఊండకుండా అతి తక్కువ దిగుబడి చీడపీడనం తట్టుకునేటువంటి పంటలు పండకుండా పోతాయని చవిటి నేలలుగా మారుతాయని లవణాలు సాంద్రత ఎక్కువ అవుతుందని, ఖనిజాలు లేని భూమిగా సూక్ష్మ పోషకాలు లేని భూమిగా మారుతుందని ఆయన అన్నారు. నేల కాలుష్యం వాయుకాలుష్యం, భూమి నిస్సారం అవడం జరుగుతుందని భవిష్యత్తులో భూమి పంటలు పండకుండా మారిపోతుందని ఆయన రైతన్నలకు సూచించారు. దీనికి బదులుగా వరిగడ్డికి పొలంలో వెంటనే నీరుపెట్టి వరిగడ్డి కుళ్లిపోయేటట్టుగా చేయాలని తదానంతరం సూపర్ ఫాస్ట్ చల్లడం ద్వారా వేగంగా కుళ్లిపోయి భూమికి జవసత్వాలు వస్తాయని సహాజమైన ఎరువులు అందిచినట్లు అవుతుందని రైతన్నలకు సలహా ఇచ్చారు.

### బారులు తీరిన మందుబాబులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్1,ప్రభాతవార్త




గత వైన్స్ టెండర్లు ముగియడం, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి రావడంతో ఎన్నికల నేపథ్యంలో వైన్స్‌లు మూతపడ్డాయి. అయితే ఇటీవల జరిగిన వైన్స్ టెండర్‌లో కొత్తగా వైన్‌షాపులు దక్కించుకున్న యాజ మానులు శుక్రవారం షాప్‌లను ఓపెన్ చేయడంతో మందు బాబులు ఒక్కసారిగా ఎగ బడ్డారు. మున్సిపాలిటి పరిధిలోని స్థానిక గాంధీపార్కు ఎదురుగా గోదావరి వైన్స్ వద్ద మందుబాబులు బారులు తీరారు. దీంతో రోడ్ రద్దీగా మార డంతో ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.

# కేసీఆర్ నియంతపాలన అంతంకాబోతుంది

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
కేసీఆర్ నియంతపాలన అంతంకాబోతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటును చేతిగుర్తుకు వేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. జనగామలో పల్లా ఓడిపోవడం ఖాయమని, డబ్బుసంచులతో వచ్చి జనగామలో గెలుద్దాం అనుకున్నాడని, కానీ ఈ ప్రాంత ప్రజలు స్థానికేతరుడిని తరిమికొట్టి స్థానికునికి పట్టం కడుతున్నారన్నారు. జనగామలో ఎప్పుడైనా ఎన్నికలు సామరస్యంగా జరిగేవి కానీ పల్లా నాన్‌లోకల్ నుంచి రౌడీలను, గుండాలను తీసుకవచ్చి గొడవలు సృష్టించారని ఆరోపించారు. దొంగ ఓట్లతో గెలుద్దామని చూశాడని, గురువారం జరిగిన పలుపోలింగ్ కేంద్రాలలో తమ కార్యకర్తలమీద దాడి చేశారని ఆరోపించారు. జనగామలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని, అందరూ ఐక్యంగా ఉండి జనగామలో కాంగ్రెస్‌ను గెలిపించుకోబోతున్నారన్నారు. తన గెలుపుకోసం పనిచేసిన పార్టీ శ్రేణులకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని మేధావులు అంతా కూడా ఏకపక్షంగా ఉన్నారని, కాంగ్రెస్‌పార్టీ గెలుపు



గౌరవప్రదంగా ఉంటుందన్నారు. సమావేశంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, గిరి కొండల్‌రెడ్డి, కంచరాములు, చారబుడ్ల దయాకర్‌రెడ్డి, మచ్చవరలక్ష్మీ, దాసరి కళావతి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, యండి.అన్వర్, గంగరబోయిన మల్లేశ్, రామగల్ల విజయ్, ముస్త్యాల చందర్, గాదెపాక రాంచందర్, బనుక శివరాజ్‌యాదవ్, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, దూడల సిద్దయ్య, దాసరి క్రాంతి, ప్రకాష్, నల్లగొని వేణు, అనిలన, వెంకట్‌రెడ్డి, కళ్యాణ్ పాల్గొన్నారు.

## జీడికల్‌లో వైభవంగా రాములవారి కళ్యాణం

**లింగాలఘణపురం, డిసెంబరు1 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలంలోని జీడికల్‌లో శుక్రవారం రాములవారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శేషుభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీసీతారాములవారి కళ్యాణంకు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా, కళ్యాణానికి వివిధ అధికారులు, ప్రజలు పెద్దఎత్తున



హాజరయ్యారు. భద్రాచల రామాలయం రాముడి ప్రేమకు గుర్తయితే జీడికల్‌లోని శ్రీవీరాచల రాముడు ఆయన వీరత్వానికి ప్రతీతిగా భక్తులు చెప్పుకుంటారు. కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి జీడికల్ పున్నమిగా పేరుప్రఖ్యాతులు గడించిందంటే ఎంత ప్రాశస్త్యం కలిగింతో అర్థమవుతుందన్నారు. త్రేతాయుగంలో స్వయంభువుగా వెలసిన శ్రీవీరాచల రామచంద్రస్వామి ఖమ్మం జిల్లా భద్రాచలం తరువాత రెండవ భద్రాద్రిగా పేరుప్రఖ్యాతులు పొందింది. కార్తీక మాసంలో ప్రారంభమైన జాతర నెలరోజుల పాటు జరుగుతుందని, ప్రతియేటా శ్రీరామనవమితో పాటు కార్తీకమాస పునర్వసు నక్షత్రంలో సీతారాముల కళ్యాణోత్సవం జరుపబడుతుంది.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందచేత



**బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం గర్భిణీలకోసం న్యూట్రిషన్ కిట్లు అందిస్తుందని డాక్టర్ సిద్దారెడ్డి, డాక్టర్ రవళి స్టెల్లా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణీలు ఐదుగురికి న్యూట్రిషన్ కిట్లను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడపిల్లలకు పెళ్లి అయ్యింది మొదలు ప్రసూతి అయ్యేవరకు అండగా నిలుస్తుందన్నారు. వారికి అన్నిరకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందిస్తుందన్నారు. దానికి తోడు గర్భిణీల ఆరోగ్యం బాగుండాలన్న ఆశయంతో పౌష్టికాహారంతో కూడిన కిట్లు అందించి వారికి చేయూత అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రికే రావాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సృజన, సూపర్‌వైజర్లు జంగమ్మ, అన్నాంబిక, సిబ్బంది శ్రీనివాస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కొమ్మూరి గెలుపు ఖాయం



**బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :**
జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు ఖాయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన బచ్చన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజల సేవితాల్లో వెలుగులు నింపుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు తెలియచేస్తున్నారన్నారు. కొమ్మూరి గెలుపే లక్ష్యంగా కృషిచేసిన ప్రతీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తిమ్మంపేట రవీంద్రనాథ్‌ఠాగూర్ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మంపేట రవీంద్రనాథ్‌ఠాగూర్ ఆటో యూనియన్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొలువుల స్వామిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు మామునూరి శ్రీనివాస్, కార్యదర్శి సంకటి అఖిల్, కోశాధికారి దండు శ్రీనివాస్(పెద్దా), సహాయకార్యదర్శి దండు శ్రీనివాస్(చిన్నా), గౌరవ అధ్యక్షులు గంగరబోయిన నిరంజన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేరవేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు..



**పాలకుర్తి, డిసెంబరు1 ప్రభాతవార్త :**
పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించినందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి ధన్యవాదాలు తెలియచేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో గత రెండు నెలలుగా జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడ్డారని, ప్రతీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## లీగల్ అవేర్నెస్‌కు సంబంధించిన కరపత్రాల పంపిణీ



**జనగామ, డిసెంబరు1 ప్రభాతవార్త :**
జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆదేశానుసారం ప్రభుత్వ ఆస్పత్రిలో వరల్డ్ హెచ్ఐవీ/ ఎయిడ్స్ డేను పురస్కరిం చుకుని శుక్రవారం లీగల్ అవేర్నెస్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన బాధితులకు మీకు ఏదైనా లీగల్ సమస్యలు వస్తే జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ వారిని సంప్రదించాలని తెలియచేశారు.

## ఘనంగా చండికా అమ్మవారికి పంచామృత అభిషేకం

**పాలకుర్తి, డిసెంబరు1 ప్రభాతవార్త**
పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ ప్రసిద్దిగాంచిన అతిపవిత్రమైన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తికమాసం పురస్కరించుకుని శుక్రవారం శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విదానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో, సుగంధ ద్రవ్యాల తో విశేష అలంకరణ, శ్రీలలితా సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## విష్ణు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**చిల్పూర్, డిసెంబరు1 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం సందర్భంగా ఆలయ పూజారి బంగిగుమటం స్వార్తిక్ ఆధ్వర్యంలో గ్రామ భక్తులు అధికసంఖ్యల పాల్గొని అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణతోపాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్టల రిత, కేశిరెడ్డి శోభరెడ్డి, కేశిరెడ్డి నిర్మల, కొయ్యడ రజిని, భక్తులు పాల్గొన్నారు.



## కొమురయ్య కుటుంబానికి పరామర్శ

**చిల్పూర్, డిసెంబరు1 ప్రభాతవార్త :**
మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన శనిగరం కొమురయ్య మరణించగా ఆయన పార్థీవదేహాన్ని చిల్పూర్ దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనకుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో పాక్స్ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, ఉపసర్పంచ్ బత్తిని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బొట్టు చేరాలు, మాజీ ఎంపీటీసీ చొక్కయ్య, గుర్రపు యాదగిరి, అశోక్‌పాల్, కృష్ణ, నాగరాజు, మనోజ్, తరుణ్ పాల్గొన్నారు.



# ధర్మపురి నియోజకవర్గంలో పోలింగ్ 79.47 శాతం నమోదు

### వెల్గటూర్‌లో అధికం-ధర్మపురిలో అల్పం

ధర్మపురి,ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియలో ధర్మపురి నియోజకవర్గంలో 79.47 శాతం పోలింగ్ నమోదైంది. ధర్మపురి నియోజకవర్గంలో 226800 ఓట్లు ఉండగా 179271 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా ధర్మపురి మండలంలో 47130 ఓట్లు ఉండగా 35814 మంది ఓటు వేశారు. వెల్గటూర్ మండలంలో 20899 ఓటర్స్ ఉండగా 17278 మంది ఓటు వేశారు. బుగ్గారం మండలంలో 17800 మంది ఓటర్స్‌కు 13651, గొల్లపల్లి మండలంలో 38348 ఓటర్స్‌కు గాను 30814 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే పెగడపల్లి మండలంలో 35056 ఓటర్స్ ఉండగా 27692 మంది ఓటు వేయగా, ధర్మారం మండలంలో 44396 ఓటర్స్‌కు 36252 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా వెల్గటూర్ మండలంలో అత్యధికంగా 82.67 శాతం పోలింగ్ నమోదు కాగా, ధర్మపురి మండలంలో అత్యల్పంగా 75.99 శాతం పోలింగ్ నమోదైంది. గురువారం పోలింగ్ ప్రక్రియ పూర్తి కాగానే రాత్రి వేళలో ఈవిఎంలను సామాగ్రిని పోలింగ్ కేంద్రాల నుండి తహశీల్ కార్యాలయానికి తరలించగా, ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం శుక్రవారం ఉదయం నియోజకవర్గ ఎన్నికల అధికారి దివాకర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తుతో జగిత్యాలలోని విఆర్‌కె ఇంజనీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్ రూమ్స్‌లోకి తరలించారు. ఇది ఇలా ఉండగా బారాస, కాంగ్రెస్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు గెలుపు పట్ల ఎవరికి వారు తమ ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తెలంగాణకు మద్దతు ఇచ్చారని, తమ పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి యొక్క కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అవినీతి పాలనను అంతం చేయాలని ప్రజలు కోరుకున్నారని ఓటింగ్ సరళిని బట్టి తెలుస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు మద్దతు తెలుపుతూ, ఓటు వేస్తామని తనకు హామీ ఇచ్చారని వారికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ విఫలమయ్యారని, అలాగే బస్సు డిపో సైతం ఏర్పాటు చేయలేదని, ధర్మపురి క్షేత్రంలో ప్రతి ఏటా ప్రజలు మంచిని సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను పరిష్కరించడంలో చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తనను ఓడించడానికి బారాసా నాయకులు విచ్చలవిడిగా డబ్బులు పంచారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శైలేందర్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి, సింహరాజు ప్రసాద్, కస్తూరి శ్రీనివాస్, చిలుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని లోకానికి చాటడానికే నామినేషన్ వేశా

### -అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిని చిటి శ్యామల

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నా పెద్ద కొడుకు ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని లోకానికి చాటడానికే జగిత్యాల అసెంబ్లీ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానని ఎవరికి నష్టం కలిగించడం నా ఉద్దేశం కాదని ఎమ్మెల్యేగా నామినేషన్ వేసిన చిటి శ్యామల అన్నారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్ సమీపంలో మీడియాతో మాట్లాడారు. తన సమస్యను లోకానికి చాటడానికే నామినేషన్ వేయడం జరిగిందని మీడియా సహకారంతో దేశ విదేశాల్లో నుంచి మద్దతు దొరికిందని శ్యామల చెప్పారు. నా సమస్యను జరిగిన అన్యాయాన్ని లోకానికి చాటిన జగిత్యాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు శ్యామల కృతజ్ఞతలు తెలిపారు. డబ్బు, పలుకుబడి కలిగిన తన పెద్ద కొడుకు మూలంగా నాకు జరిగిన అన్యాయం, కోర్టు కేసుల అంశం ప్రజలకు, పాలకులకు, అధికారులకు తెలియజేయడమే నామినేషన్ ప్రధాన ఉద్దేశ్యమని శ్యామల చెప్పారు. కేవలం నామినేషన్ వరకే పరిమితమైనదని ఎటువంటి ప్రచారాలకు పోలేదని పోటీలో ఉన్న ఎవరికి నష్టం కలిగించడం తమ ఉద్దేశం కాదని చిటి శ్యామల చెప్పారు. తన సమస్యను ప్రపంచానికి చాటిన జగిత్యాల మీడియా మిత్రులకు మరోసారి శ్యామల కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జాతీయ సేవా పథకం, మహిళా సాధికారత విభాగం, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ అసోసియేట్ ప్రొ. ఎ. జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ చికిత్స కన్నా నివారణ మార్గమే మేలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు ఎయిడ్స్ గురించి అవగాహన కలిగి ఉండాలని, విస్తృతంగా సమాజంలో అవగాహన కల్పించాలని, ఎయిడ్స్ వ్యాధి గురించి నిజా నిజాలు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి, మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. కె. కిరణ్మై, మహిళా సాధికారత విభాగ కన్వీనర్ స్వరూప రాణి, జ్యోత్స్న, ఇర్ఫానా, సంగీత, వీణ, వెంకటసాయి, సంతోష్, లక్ష్మి, నరసయ్య, నర్సింగరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సైపై డిఎస్పికి ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్‌పై మెట్‌పల్లి డిఎస్పి రవీందర్‌రెడ్డి శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నల్ల సునీల్ శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల రోజు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దురుసుగా ప్రవర్తించి బూతులు తిడుతూ అట్రాసిటి కేసు పెడతానని బెదిరించడంతో ఈ విషయమై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు వెళితే ఎస్సై అందుబాటులో లేదు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ ఫోన్ ద్వారా ఎస్సైకి వివరించగా అదే ఫోన్‌లో ఎస్సై దురుసుగా మాట్లాడుతూ స్టేషన్ నుండి వెళ్ళిపోవాలని లేదంటే తొక్కుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్సైని వివరణ కోరగా పోలీస్ స్టేషన్‌కు 50 మందితో వచ్చాదాని అంతమందితో ఎందుకు వచ్చావని అందరిని బయటకు పంపి ఫిర్యాదు ఇచ్చి వెళ్ళమని చెప్పానని అంతకుమించి దురుసుగా ఏమి మాట్లాడలేదని తెలిపారు.

## అనారోగ్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగి మృతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కథలాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మెట్‌పల్లి మండలం రామలచ్చక్కపేట గ్రామానికి చెందిన ముదాం రవి(48) అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. రవి ప్రాంక్లియాసిస్ (కడుపులో మంట) అనే వ్యాధితో నెల రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి... చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. మృతుడు గతంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, కథలాపూర్, మేడిపల్లి, కోరుట్లలతో పాటు పలు మండలాల్లో విధులు నిర్వహించాడు. మంచి ఉద్యోగిగా సేవలు అందించిన రవికి హెల్త్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు పార్థీవా దేహానికి నివాళులర్పించారు. కాగా మృతునికి భార్య ముగ్గురు పిల్లలున్నారు.

## ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై సైకాలజిస్ట్ డా. రాజరత్నాకర్ సెమినార్ నిర్వహించి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ మేరకు డా. రాజరత్నాకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని ఇది నిజమని అవగాహన కల్పించారు. అనంతరం ఎయిడ్స్‌పై కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డా. రాజరత్నాకర్, గట్టయ్య, దశరథం, మధు, గణేష్, శ్రీనివాస్, నాగేశ్వరాచారి, అమీనా, ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్యంపేట గ్రామ శివారులో కారు, బైక్ ఢీ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట గ్రామ శివారులో శుక్రవారం కారు, ద్విచక్ర వాహనం ఎదురెదు రుగా ఢీకొ న్నాయి. ఇట్టి ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలవ్వగా...కారులో ఉన్న జగిత్యాల జిల్లా కోరుట్ల క్లస్టర్ ఆఫీసర్ ఎపిడిఒ. బాలే శివాజి నడు ముకి గాయమైనట్లు స్థానికులు తెలిపారు. కాగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మెట్‌పల్లి పట్టణంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# కోరుట్ల నియోజకవర్గంలో 75.62శాతం పోలింగ్

### ఈ నెల 3న తేలనున్న భవితవ్యం

కోరుట్ల, ప్రభాతవార్త




అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలో సాయంత్రం 5గంటల వరకు సుమారు 73శాతం ఓటింగ్ నమోదు కాగా, పూర్తి స్థాయి ఓటింగ్ ముగిశాక కోరుట్లలో 75.62శాతం పోలింగ్ నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్లలో 59,507ఓట్లకు గానూ 41,392 ఓట్లతో 69.56శాతం, కోరుట్ల మండలంలో 30,461ఓట్లకు గానూ 24,548ఓట్లతో 80.59శాతం, మెట్‌పల్లి పట్టణంలో 44,068ఓట్లకు గానూ 29,581ఓట్లతో 67.13 శాతం, మెట్‌పల్లి మండలంలో 36,115ఓట్లకు గానూ 28,657ఓట్లతో 79.35శాతం, ఇబ్రహీం పట్నం మండలంలో 30,476ఓట్లకు గానూ 24,757ఓట్లతో 81.23శాతం, మల్లాపూర్ మండలంలో 40,228ఓట్లకు గానూ 33,205ఓట్లతో 82.54 శాతం, ఇతరులు నాలుగు ఓట్లకు గానూ 2ఓట్లు ఓటింగ్ నమోదు అయ్యింది. కోరుట్ల నియోజ కవర్గంలో పురుషులు 1,15,027ఓట్లకు గానూ 80,353ఓట్లు, మహిళలు 1,25,824 ఓట్లకు గానూ 1,01,785 ఓట్లు నమోదు అయ్యాయి. కోరుట్ల నియోజకవర్గంలో అత్యధి కంగా మల్లాపూర్ మండలంలో 82.54శాతంతో ఓట్లు నమోదు కాగా, అత్యల్పంగా మెట్‌పల్లి పట్టణంలో 67.13శాతం నమోదు అయ్యాయి. కోరుట్ల నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళ ఓట్లు 21,432ఓట్లు అధికంగా పోలింగ్ కాగా, ఈ ఎన్నికల్లో మహిళా ఓట్లే కీలకం కావడం, మహిళలు ఎటువైపు పార్టీకి మొగ్గు చూపుతారో అటువైపు పార్టీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

### ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అన్ని పార్టీల నాయకులు

ఎన్నికల నేపథ్యంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలో 75.62శాతంతో 1,82,140 మంది ఓట్లు హక్కు నమోదు చేసుకోగా, ఈ నెల 3న వెలుబడే ఎన్నికల ఫలితాలకై అన్ని పార్టీల నాయకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కాంగ్రెస్‌కు చెందిన జువ్వాడి నర్సింగరావు, బీజేపీకి చెందిన ధర్మపురి అరవింద్‌లు ఈ ఎన్నికల్లో తామంటే తామే విజయం సాధిస్తున్నామని లెక్కలు వేసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కోరుట్లలో ఇంత రసవత్తరంగా ఎన్నికలు కొనసాగడం ఇదే ప్రప్రథమం. కోరుట్లలో ఏ పార్టీ గెలిచిన సుమారు 10వేల ఓట్లతోనే విజయం సాధించబోతున్నారని ధీమాగా ఉన్నారు.

# వేములవాడలో విజయంపై ఎవరి ధీమా వారిదే...

- ఎమ్మెల్యే ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ
- లెక్కలేసుకుంటున్న పార్టీలు
- పోలింగ్ సరళిపై అభ్యర్థుల లెక్కలు
- రేపు బద్దెనపల్లిలో ఓట్ల లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త.






వేములవాడ అసెంబ్లీ పరిధికి ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ మిగిలింది. పోటా పోటీగా జరిగిన ఈ ఎన్నికలు అందరిలోనూ ఆసక్తి రేపుతున్నాయి. ఈ సారి 78.42శాతం పోలింగ్ నమోదు కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో కలవరం మొదలైంది. అనూహ్యంగా పెరిగిన పోలింగ్ ఎవరికి లాభం చేకూరుస్తుందోనని అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం గణంకాలను తెప్పించుకొని విశ్లేషించుకుంటున్నారు.

### లెక్కలు వేసుకుంటున్న పార్టీలు...

అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచే పార్టీలు విజయ అవకాశాలపై లెక్కలు వేసుకుంటున్నాయి. నియోజక వర్గంలోని మండలాల వారీగా ఓట్ల సరళిని అంచనా వేస్తున్నారు. క్షుణ్ణంగా లెక్కలు వేసుకుంటూ విజయంపై ఒక క్లారిటీ వచ్చేలా చర్చిస్తున్నారు. శుక్రవారం మొత్తం అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యి ఎక్కడ ఎంత పోలింగ్ అయింది... ఓట్లు ఆయా గ్రామంలో ఏ పార్టీకి ఓట్లు పడ్డాయి అనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు.

విజేతలు ఎవరో... పరాజితులు ఎవరో ఆదివారం తేలిపోనుంది. అయితే, ఈ విజయావకాశాలపై బరిలో ఉన్న అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గురువారం నియోజక వర్గంలో జరిగిన పోలింగ్ సరళిపైనే జోరుగా విశ్లేషణ నడుస్తోంది. ఫలితాల మాట ఎలా ఉన్నా పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గట్టి పోటీనే ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్, అంతే స్థాయిలో బిజెపి బలమైన పోటీదారుగా నిలిచింది. ఉద్యోగులు, యువతలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత లేదని నిరూపించుకోవడానికి అధికార బిఆర్ఎస్ శక్తికి మించి కష్టపడాల్సి వచ్చింది. రకరకాల పద్ధతుల్లో ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నించింది. హోరాహోరీగా జరిగిన ఈ పోరులో ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఓటేసిన ఉద్యోగులు, యువకులు ఎవరి అంచనాల్లో వారున్నారు.

### వేములవాడ ఎవరి పరమో...

వేములవాడ నియోజక వర్గం ఎవరి వరం కానుందో ఆదివారం జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో భవితవ్యం తేలనుంది. ఎన్నికల నోటిఫికేషన్ ప్రారంభం కాక ముందు నుంచి పోలింగ్ అయిపోయే వరకు సెంటిమెంట్‌తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సర్వేలలో ముందంజలో ఉన్నట్లు మొదటి నుంచి ప్రచారం జరుగుతుంది. వరుసగా వేములవాడ నియోజక వర్గం నుంచి వివిధ పార్టీల ద్వారా పోటీలో నిలిచి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికలకు వచ్చే సరికి ఆది శ్రీనివాస్‌కు ఎనలేని సెంటిమెంట్ వచ్చిం ది. అదే ఊపు పోలింగ్ రోజు వరకు కొనసాగి హస్తం హవా కనిపించింది. అధి కారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పెట్టుకొని ఓటర్లను ప్రసన్నం చేసుకొనడానికి సర్వశక్తులను ఉపయోగించాడు. పోలింగ్ రోజు చివరి రెండు గంటల ముందు కూడా ఓట్లు వేయని వారిని ప్రత్యేక వాహనాల ద్వారా పోలింగ్ సెంటర్‌లకు తర లించి ఓట్లు వేయించారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలు పార్టీ క్యాడర్ అన్ని కలిస్తే విజయం తనదేనన్న ధీమాలో అభ్యర్థి ఉన్నాడు. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు గత నాలుగు సంవత్సరాల నుంచి సామాజిక కార్యక్రమాలను నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో చేరవేస్తూ తనదైన శైలిలో ప్రచార పర్వాన్ని కొనసాగించాడు. మొదటగా పార్టీ టికెట్‌పై కొంత ఇబ్బందులు కలిగిన తరువాత ఆయనకే కేటాయిస్తూ పార్టీ బి ఫామ్ ఇవ్వడంతో ప్రచారాన్ని అత్యంత వేగంగా చేస్తూ గెలుపు లైన్‌లో ముద్ర వేసుకున్నాడు. బిజెపి అభ్యర్థి నియోజక వర్గంలో అత్యధిక ఓట్లు తనకే వస్తాయన్న ధీమాతో గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని ధీమాగా ఉన్నారు. గెలుపు తమదంటే తమదే అనే శైలిలో కార్యకర్తలలో జోష్ పంచుతూ విజయోత్సవాలకు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఆదివారం జరిగే ఓట్ల లెక్కింపులో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.


## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కలిసిన జువ్వాడి



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని మాదాపూర్ గ్రామంలోని మాజీ ప్రజాప్రతినిధులు నర్సా రెడ్డి, కటకం రాజరెడ్డి, ఏనుగు రాజరెడ్డిలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాగా వారిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు సత్యనారాయణగౌడ్ తదితరులున్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన జువ్వాడి బ్రదర్స్



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గంలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బర్కం చిట్టిబాబు నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. వారి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బోయినిపల్లి సత్యనారాయణరావు, కోరుట్ల మండల నాయకులు సత్యనారాయణ, బర్కం నర్సయ్య, భూమయ్య, రవీందర్‌రెడ్డి, గంగాధర్, వాకిటి భూమారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్షాపరుడైన మార్గం గంగారెడ్డి నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ శుక్రవారం గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి సమక్షంలో అయ్యప్ప దీక్షాపరులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వేదమంత్రోచ్చరణాల మధ్య పూజలు నిర్వహించారు. అయ్యప్ప భజనలతో కార్యక్రమం కొనసాగింది. ఈమేరకు గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మాలధారణతో సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం, దైవచింతన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు లక్ష్మారెడ్డి, రాంప్రసాద్, సుధాకర్, రాజేష్‌కుమార్, నాసం తిరుపతి, మార్గం శరత్,, తదితరులు పాల్గొన్నారు.

# మా కుటుంబమే ప్రజాసేవకు అంకితం

**-సామాన్యులకు భరోసాగా కాంగ్రెస్‌పార్టీ -మీ ఆస్తులకు పూర్తి బాధ్యత నాది -నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్**



మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త

మహబూబాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ హయాంలో సామాన్యులకు భద్రత కరువైందని వారికి భరోసాగా కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్పరెడ్డిల కృషి, పట్టుదల వల్లే నాకు టికెట్ వచ్చిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా కుటుంబం ఎల్లప్పుడు ప్రజాసేవకే అంకితమని అన్నారు. టికెట్ వచ్చిన తర్వాత మానుకోటకు వచ్చే సమయంలో ప్రజలందరు స్వచ్చందంగా స్వాగతం పలుకడాన్ని చూసినప్పుడుఆరోజే నా గెలుపు ఖాయమైందని అన్నారు. జిల్లాలో స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలతో సామాన్యుల ఆస్తులకు రక్షణ కరువైందని, వ్యాపారస్తుల ఇంటి వద్దకు వెళ్లి వారిని భయభ్రాంతులకు గురిచేయడంతో ఎన్నికల సమయంలో వారు తమ ఇండ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడం జరిగిందని ఆరోపించారు. వ్యాపారస్తుల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడొద్దని నిచ్చింతగా తమ వ్యాపారాలను కొనసాగించుకోవాలని సూచించారు. సతీమణి ఉమామురళినాయక్ గతంలో మున్సిపల్ చైర్మన్‌గా విధులు నిర్వహించినప్పుడు మచ్చలేని నాయకురాలిగా నిలిచిందని అన్నారు. అదేవిధంగా మా కుటుంబంపై రాజకీయంలో ఇంతవరకు ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదని అందుకే ప్రజలు మమ్ములను ఆదరించారని అన్నారు. వారి నమ్మకాన్ని నేను వమ్ముచేయకుండా సాయశక్తులా పనిచేస్తానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే తూచా తప్పకుండా అమలుచేస్తామని అన్నారు. కార్యకర్తలు ఎవరికి వారు తామే నిలబడినట్లుగా అనుకొని ఎన్నికల్లో పనిచేశారని ఈ సందర్భంగా వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటమి భయంతోనే ఎన్నో అరాచకాలు సృష్టించాలని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయం పాటించడం వల్లనే ఎన్నికలు సజావుగా జరిగాయని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు విజయ్‌సారధి, అజయ్‌సారధి, కాంగ్రెస్ నాయకులు ఉమామురళినాయక్, ప్రకాష్‌రెడ్డి, ఉదయ్‌చందర్, పోతురాజు, శ్రీను, ఎడ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్, ముస్తాఫా, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు బోడ రమేష్, టిజెఎస్ నాయకులు డోలి సత్యనారాయణ, వైఎస్సార్‌సిపి నాయకులు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



మరిపెడ,డిసెంబర్1,ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మానస అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండలంలోని 19మంది గర్భిణీలకు ప్రభుత్వం పంపిణీ చేసిన న్యూట్రిషన్ కిట్లను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ దవాఖానల పై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలని వైద్యసిబ్బందికి సూచించారు. ప్రజలు సీజనల్ వ్యాదులు దరిచేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లైతే మనదరి చేరవన్నారు. ఈ న్యూట్రిషన్ కిట్ల పంపిణీలో వైద్యసిబ్బంది, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కషాయి జెండా ఎగురుతుంది




**బిజెపి ఎమ్మెల్యే రాణిరుద్రమ**

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః

భారతీయ జనతా పార్టీ మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణిరుద్రమ రెడ్డి అన్నారు.శుక్రవారం బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రుద్రమ మాట్లాడుతూ సిరిసిల్ల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తుందని అన్నారు. సిరిసిల్ల నియోజకర్గంలో అన్ని గ్రామాలు, పట్టణంలోని 39 వార్డుల్లో ప్రజలందరిని కలుసు కోవడం జరిగిందని అన్నారు. ప్రజలందరు పెద్ద ఎత్తున్న ఆశిర్వ దించడం జరుగు తుందని తెలిపారు. భారతీయ జనత పార్టీ బిసి,మహిళ ఎజెండాతో పని చేస్తుందని అన్నారు.మహిళలకు 33శాతం రిజర్వేషన్ పార్లమెంట్ అమలు చేసి సిరిసిల్లకు మహిళలగా పంపించడం జరిగిందని అన్నారు.శాసన ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా సిరిసిల్ల ఎన్నికల్లో చర్చించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలందరు ఓట్ల రుపంలో వేయడం జరిగిందని అన్నారు.ప్రజలతో కలవని నాయకుడిని వద్దు అని బిజెపి ఓట్లు వేయడం జరిగిందని అన్నారు. భారతీయ జనత పార్టీ అన్ని వర్గాల అబివృద్దికి కృషి చేస్తుందని ప్రజలు నమ్మడం జరిగిందని అన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## బారులు తీరిన మందుబాబులు




మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్1,ప్రభాతవార్త

గత వైన్స్ టెండర్లు ముగియడం, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి రావడంతో ఎన్నికల నేపథ్యంలో వైన్స్‌లు మూతపడ్డాయి. అయితే ఇటీవల జరిగిన వైన్స్ టెండర్‌లో కొత్తగా వైన్‌షాపులు దక్కించుకున్న యాజమానులు శుక్రవారం షాప్‌లను ఓపెన్ చేయడంతో మందుబాబులు ఒక్కసారిగా ఎగబడ్డారు. మున్సిపాలిటి పరిధిలోని స్థానిక గాంధీపార్కు ఎదురుగా గోదావరి వైన్స్ వద్ద మందుబాబులు బారులు తీరారు. దీంతో రోడ్ రద్దీగా మారడంతోట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## సత్తన్న ఆత్మీయ పరామర్శ..



టేకుమట్ల డిసెంబర్ 01, ప్రభాతవార్త

టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామంలో భూపాలపలి కౌన్సిలర్ ముంజాల రవి సోదరుడు ముంజల రాములు మరణించగా జిల్లా నాయకులు గండ్ర సత్యనారాయణరావు వారి కుటుంబాన్ని పరిమర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్‌తో పాటు మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఆదే సంపత్, బోర్నపల్లి గ్రామా శాఖ అధ్యక్షుడు యాదగిరి మల్లేష్ మాజీ సర్పంచ్ గోపగాని మొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ జిల్లా మండల ముఖ్య నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

విద్యార్థులకు ప్రతి విషయంపై అవగాహన పెంచేందుకు అల్ఫోర్స్ విద్యా సంస్థలు ఎప్పుడూ ముందుంటున్నాయని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో చదువుతున్న ఎల్కేజీ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సుల్తానాబాద్ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రైల్వే స్టేషన్‌లో జరిగే తీరు తెన్నులను అధ్యాపకులు వివరించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ఒకేసారి వేల మందిని తరలించే అవకాశం రైలు ద్వారా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




ముత్తారం, ప్రభాతవార్త.

అంతర్జాతీయ ఎయిడ్స్ డేను పురస్కరించుకొని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ముత్తారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్య సిబ్బందితో కలిసి ఆసుపత్రి నుంచి అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, ఎయిడ్స్ పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను దూరం పెట్టకుండా అందరిలా వారిని కలుపుకొని ఉండాలని అన్నారు. మందు లేని మహామ్మారి ఎయిడ్స్ అని, ఎయిడ్స్‌కు నివారణే తప్ప నిర్మూలన లేదని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఎయిడ్స్‌ను అరికట్టాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ నర్సింహ రెడ్డి, సూపర్ వైజర్ వీరేశం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మాసిస్ట్ జగదీశ్వర్, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్, స్టాఫ్ నర్స్ మంగ, కల్పన, సునీత, ఎఎన్ఎంలు స్రవంతి, రమాదేవి, ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

## సాగర్ డ్యామ్‌పై ఏపి హైడ్రామా.. రాజకీయ ప్రయోజనాల కోసమే నది జలాల వివాదం

### -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్దంగా, భారీగా పోలీసుల అండతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద హైడ్రామా సృష్టించి నీటిని అక్రమంగా తరలించకపోవడం ప్రాంతీయ వివాదాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందేందుకే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణజలాలు వివాదం సృష్టిస్తున్నారని, కృష్ణానదికి నీటి విడుదల కోసం కృష్ణా రివర్‌బోర్డు ఏర్పాటు చేసిన పాలకులు దాని నిర్ణయాలు ఎందుకు పాటించడం లేదన్నారు. అర్ధరాత్రి పోలీస్ బలగాలతో యుద్దవాతావరణం కల్పించి నీరుమళ్లించడం కుట్ర పూరితమన్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కుట్రలను ప్రజలు గుర్తించాలని, రివర్‌బోర్డు నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. జిఓ నెం: 69ని అనుసరించి ఏ రాష్ట్రానికి ఎంత వాటా దక్కాలని సృష్టంగా ఉందని, కానీ నిబంధనలు తుంగలో తొక్కి పోలీసుల అండతో అక్రమంగా నీటిని తరలించకపోవడం అక్రమమన్నారు. 510 అడుగుల స్టోరేజి ఉన్న సాగర్ డ్యామ్ నుండి నీటిని తరలించకపోతే ప్రాజెక్ట్ డేడ్‌స్టోరేజికి చేరుకునే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజల మధ్య వివాదాలు రెచ్చగొట్టే ఈ చర్యను ఖండిస్తున్నామని, పూర్తి విచారణ జరిపి నిజానిజాలను బయటపెట్టాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పఠాని శ్రీను, రాంమూర్తి, జగదీష్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, గాదె పద్మ, రెమిడాల పరుశురాములు, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ నియోజకవర్గంలో 83.49 శాతం పోలింగ్

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్వహించిన పోలింగ్‌లో మిర్యాలగూడ నియోజకవర్గంలో 83.49శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్య తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 2లక్షల 31,391 మంది ఓటర్లకు గాను ఒక లక్షా 93వేల 185మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో ఒకలక్షా 13వేల911 మంది పురుషులకు గాను 95వేల 702 మంది, ఒక లక్షా 17వేల 455మంది స్త్రీలకు గాను 97వేల466మంది, 22మంది ట్రాన్‌జెండర్లకు గాను 17మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. మండలాల వారీగా మిర్యాలగూడ పట్టణ, మండలంలో 1,47,626 ఓటర్లుకు గాను 1,14,467(80.23శాతం), మాడ్గుల పల్లి-14,869 గాను 13,543మంది(91.08శాతం), వేములపల్లి-20,215మందికి గాను 18,328(90.67శాతం), దామరచర్ల-39,439 మందికి గాను 34,306మంది(86.98శాతం), అడవిదేవులపల్లి-14,192 మందికి గాను 12,541(88.37శాతం) మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం ముగిసే వరకు క్యూలో ఉన్న వారందరికి ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి అధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును నిర్వహించారు. నియోజకవర్గాన్ని 30రూట్లుగా విభజించి మొబైల్‌ఫోర్స్‌తో పాటు 144సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధబలగాలు పాల్గొన్నాయి.

## రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు

*సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 1 ప్రభాతవార్త*

మునుగోడు నియజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ సీనియర్ నాయకులు మాదగోని జంగయ్యగౌడ్ ఆద్వర్యంలో నాయకులు రాచకొండలోని ప్రాచీన శివాయలంలో, గాలిబ్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సపవాట్ గోవర్ధన్ నాయక్, రమేష్, రాజు కుమార్, రాము, యాదయ్య, రాజు, సాతిరి ఎల్లేశం, నర్సింహా, క్రాంతి, ప్రవీణ్, మహేష్, జాఫర్, రాఘవ, రఫిక్, శేషుపాల్‌రెడ్డి, బురన్ తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కోత మిషన్ దగ్ధం

*పెన్‌పహాడ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కోత మిషన్ దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ పేర్ల లింగయ్య పంట పొలం కోస్తుండగా విద్యుత్ తీగలు తగిలి కోత మిషన్ కాలిపోవడం జరిగింది. ఈ ప్రమాదాన్ని గమనించిన గ్రామసర్పంచ్ షేక్ షరీఫుద్దీన్ ఫైర్ స్టేషన్ ఫోన్ ద్వారా సమాచారం అందించగా హుటా హుటిన రెండు ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి వచ్చి మంటలు అర్పడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీని అశీర్వదించారు

### -బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య




**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**

ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీని అశిర్వదించారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అద్యక్షుడు మాట్లాడుతూ మూడవసారిగా ముఖ్యమంత్రి గా కేసిఆర్ సిఎంగా ప్రమాణ స్వీకరణం చేయడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల ప్రజలందరు శాసనసభ్యుడిగా కేటిఆర్‌ని అశిర్వదించుతున్నారని అన్నారు.సిరిసిల్ల అభివృద్దికి పట్టం కటినట్టు కనబడుతుందని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ గతంలో తప్పుడు సమాచారం అందించడం జరిగిందని అన్నారు. 2014లో హంగ్ వస్తుందని అన్నారు. 2019లో బిఆర్ఎస్ అధికారంలో కి రాదని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు చేప్పడం జరిగిందని అన్నారు. ప్రజలదంరు బిఆర్ఎస్ పార్టీకి పక్షన ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. సిరిసిల్ల కు కేటిఆర్,సిఎం కేసిఆర్ అధికారంలోకి రావడం జరుగుతుందని అన్నారు. ప్రతిపక్షలు వారు గెలుస్తున్నమని తప్పుడు సమాచరం అందిస్తు ప్రజలను అయెమయంలోకి తీసుకపొతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,చీటి నర్సింగరావు, బోల్లి రాంమోహన్,గూడురి ప్రవిణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పుకు ప్రజలు పట్టం కట్టారు

### -కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :**

దేశ వ్యాప్తంగా సిరిసిల్ల ఎన్నికలపై చర్చ జరుగుతుందని ప్రజలందరు మార్పు కోరుకుటున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుటున్నట్లు తెలుస్తుందని అన్నారు. మంత్రిగా 10 సంంత్సరాలు,ఎమ్మెల్యేగా పరిపాలను చూసిన తరువాత మార్పు చేసుకోవాలని అన్నట్లు కనబడుతుందని అన్నారు.సిరిసిల్ల శాసన సభ ఎన్నికలను చరిత్రను సృష్టిస్తుందని అన్నారు.నిరుద్యోగులు,కోత్త ఓటర్లు, యువకులు,మహిళలు అందరు అనుకులంగా ఉన్నట్లు తెలస్తుందని అన్నారు. ప్రత్యేక్షంగా పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి పని చేసిన వారికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, గడ్డం నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గోలి వేంకటరమణ, మడుపు శ్రీదేవి, కాముని వనిత,స్వరుప,చందన,చంద్రకళ,తిరుపతి రెడ్డి, సూర దేవరాజు, శివప్రసాద్, యెల్లే లక్ష్మినారయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ వేడుకలో భక్తుల సందడి





**గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

గూడూరులోని షిరిడి సాయిబాబా గుడిలో శుక్రవారం త్రయోదశ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు తరలివచ్చిన భక్తులు సాయి నామోచ్ఛరణతో సందడి చేసారు. సాయిబాబా గుడి నిర్మించి అందులో విగ్రహ ప్రతిష్ట చేసి పదమూడేళ్లు పూర్తి చేసుకొని పద్నాల్గవ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం నుండి బాబా గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబాను దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులు బాబా విగ్రహానికి పాలాభిషేకాలు జరిపి తమ కుటుంబాలను క్షేమంగా చూడాలని వేడుకున్నారు. వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సాయిబాబా విగ్రహాన్ని పూలతో అలంకరించి మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు విశిష్ఠ దర్శనం కల్పించారు. సర్వదర్శన ప్రాప్తిని కలిగించిన సాయిబాబాకు భక్తుల జయజయధ్వానాల మధ్య గుడి పూజారులు మధ్యాహ్న హారతి సమర్పించారు. తీర్థప్రసాదాల వినియోగం తర్వాత ఆలయ ప్రాంగణంలో హెచ్ఎం చీర భిక్షపతి కుటుంబం ఆధ్వర్యలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ వార్షికోత్సవ వేడుకలో చైర్మన్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మ పోరాటంలో గెలుస్తాననే విశ్వాసం ఉంది

**- రామగుండం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.**
**- ఇక దోపిడీ పాలనా, ఆత్మహత్యలకు స్వస్తి పలుకుదాం**
**- విలేకరుల సమావేశంలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం శాసన సభ ఎన్నికల్లో ధర్మ పోరాటం జరిగిందని, ఆ పోరాటంలో నేను తప్పకుండా విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ విశ్వాసం వెల్లిబుచ్చారు. ఆయన శుక్రవారం నాడు గోదావరిఖని పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రామగుండం ప్రజలు మార్పును కోరుతున్నారని ఆయన అన్నారు. రామగుండంలో ఇక నుంచి దోపిడీ పాలన, ఆర్ఎఫ్‌సిఎల్ లాంటి జాబ్స్ మాఫియా జరగదని ఆయన తేల్చి చెప్పారు. ఉద్యోగాల కోసం డబ్బులు చెల్లించి అనేక మంది యువకులు మోసపోయారని, కొందరు యువకులు ఈ ఉద్యోగాల కుంభ కోణం వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. అలాగే గోదావరిఖని పట్టణంలో జరిగిన బహిరంగ సభలో చెప్పినట్లు రామగుండంలో ఎమ్మెల్యేగా ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారో ఆ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. అలాగే కెసిఆర్ అన్న మాట ప్రకారం రామగుండంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తారని, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మక్కాన్‌సింగ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి 70 నుంచి 80 అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్, ముస్తాఫా, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, గట్ల రమేష్ తదితరులున్నారు.

# ప్రపంచ కళా సాహిత్య ఉత్సవాలకు కవి రాజశేఖర్ రెడ్డికి ఆహ్వానం

**- మారుమూల గ్రామం నుండి దక్కిన ప్రపంచ స్థాయి కళా గౌరవం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, గాయకుడు శ్రీ కల్వల రాజశేఖర్ రెడ్డికి ప్రపంచ కళా సాహిత్య ఉత్సవాల ఆహ్వాన అరుదైన గౌరవం లభించినట్లు శుక్రవారం రోజున ప్రభాతవార్తకు తెలిపారు. ప్రముఖ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేధిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తూర్పు గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో డిసెంబర్ 16,17 తేదీల్లో 30 గంటల పాటు నిర్వహించే సాహితీ కళా ఉత్సవాలకు తనకు ప్రత్యేక ఆహ్వానం అందినట్లు వారు తెలిపారు. శ్రీశ్రీ కళావేధిక సంస్థ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, నిర్వాహకురాలు కే రమాపతి, కట్ల భాగ్యలక్ష్మి గార్లకు రాజశేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ అన్నాడి మల్లిఖార్జురన్‌రెడ్డి గ్రామస్థులు తదితరులు రాజశేఖర్‌రెడ్డిని అభినందిస్తూ, చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామం నుండి ప్రపంచ స్థాయి కళా సాహిత్య ఉత్సవాలకు వెళ్ళడం తమ గ్రామానికి ఎంతో గర్వ కారణమని ప్రశంసించారు. భవిష్యత్‌లో మరెన్నో కళా సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొని గ్రామానికి తనకు చక్కటి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# వ్యక్తి ఆత్మహత్య

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బొమ్మెల్ల రాజమల్లు (55) అనే వ్యక్తి మద్యం మత్తులో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం రాజమల్లు కూలీ పనికి వెళ్తూ జీవనం కొనసాగిస్తున్నాడని తెలిపారు. ఆయన భార్య బొమ్మెల్ల లక్ష్మి మృతి చెందిందని, ఈ క్రమంలో రాజమల్లు మద్యంకు బానిసయ్యాడని తెలిపారు. కూలీ డబ్బులతో రోజూ మద్యం సేవించే వాడని, ఈ క్రమంలో శుక్రవారం కూడా మద్యం సేవించి, మత్తులో పురుగుల మందు తాగాడని, ఆ విషయాన్ని అతని సోదరుడు బొమ్మెల్ల ప్రభాకర్‌కు తెలపగా, హుటాహుటిన ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు, అక్కడి నుంచి పెద్దపల్లి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడని తెలిపారు. మృతుని సోదరుడు బొమ్మెల్ల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.




## పాలకుర్తిలో యశశ్విని రెడ్డి విజయం ఖాయం




**రాయపర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాభోతుందని అన్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కేసిఆర్ నియంతృత్వ పాలన అంతమొందించాలంటే కాంగ్రెష్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై 20వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుందూరు గోపాల్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేదర్‌రెడ్డి, మచ్చ నీలయ్య, సిరికొండ కృష్ణారెడ్డి, ఎనగందుల మురళి, కుంట రమేష్, సోడెపు శ్రీనివాస్, మచ్చ రమేష్, ఐత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

**- సకాలంలో చేరుకున్న ఫైర్ సిబ్బంది**
**- తప్పిన పెను ప్రమాదం**
**రూ.3లక్షల ఆస్తి నష్టం**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లిలోని తుర్కల మద్ది కుంట లోని పోచమ్మవాడలో నివాస ముండే ఈదునూరి దుర్గయ్య ఇంట్లో శుక్రవారం ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరి గింది. ఇంటిలో అద్దెకు ఉంటున్న బొంకూరి శ్రీనివాస్‌కు సంబం ధించిన బంగారం, నగదు, గ్యాస్ సిలిండర్, ఫ్రిజ్, కూలర్, టివి, ఇతర నిత్యవసర వస్తువులు కాలి పోయాయి. అయితే షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ కూడా పేలి మరింత నష్టం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకున్నారు. ఇంట్లో ఉన్న యాజమానిని, పక్క రూంలో ఉన్న వృద్ధుడిని కాపాడి, చుట్టూ పక్కల మంటలు వ్యాపించకుండా సకాలంలో అగ్నిమాపక సిబ్బంది చర్యలు తీసుకున్నారు. దీంతో పెను ప్రమాదం జరిగింది. సుమారు 3లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు వాపోయాడు. సకాలంలో స్పందించి మంటలను అరికట్టిన వారిలో అగ్నిమాపక ఎస్ఎఫ్ఓ డి.శ్రీనివాస్‌తోపాటుసిబ్బంది ఎండి.సిరాజుద్దీన్, పి.కుమారస్వామి, కె.శ్రీనివాస్, బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్ ఉన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

*మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అధికారులను ఆదే శించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో ఈ నెల 3న ఆదివారం ఉదయం 8గంటలకు చేపట్టే కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా పోలీస్ అధికారులతో కలసి పరిశీలించారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ మొదలవు తుందని 6గంటలకే పాత్రికేయులు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ముందుంగా కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళికబద్ధంగా మ్యాపు రూపంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. బారికేడ్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయా లన్నారు. నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కేంద్రాలను సూచించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం ఆవరణలోకి ఇతరులను అనుమతి ఇవ్వరా దన్నారు. పనులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి మైక్రో అబ్జర్వర్‌లకు ఈ నెల 2న ఉదయం 10గంటలకు ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ సమావేశంలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. సెల్‌ఫో న్‌లు కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమ తించబో మన్నారు. పార్టీ ప్రతినిధుల ఏజెంట్లకు ఐడికార్డులు జారీ చేసేందుకు ప్రతి పాదనలు ఇవ్వాలన్నారు. మీడియా పాయింట్ ఏర్పాట్లను డిపిఆర్ఓ చూడా లని తెలియజేస్తూ మైకు ఏర్పాటు చేయాలని ఆదే శించారు. మీడియా సెంటర్‌లో ఎల్ఈడి ఏర్పాటు చేయాలని గ్రౌండ్ వాటర్ అధికారి, ఎన్నికల నోడల్ అధికారి సురేష్‌ను ఆదేశించారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు వాహనాలన్నింటిని డిగ్రీ కళాశాలలో నిలిపివేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారుల వాహనాలు మాత్రమే కౌంటింగ్ కేంద్రం ఆవరణలోకి అవకాశం కల్పిస్తామన్నరు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డోర్నకల్, మహబూబాబాద్ రిటర్నింగ్ అధికా రులు నర్సింహారావు, అలివేలు, నోడల్ అధికా రులు సుధాకర్, సూర్యనారాయణ, డిఎస్పి సత్య నారాయణ, ఇంజనీరింగ్ అధికారి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామలో బీఆర్ఎస్‌పార్టీ గెలుపు తథ్యం

## మొదటి పేజి తరువాయి

జనగామలో బీఆర్ ఎస్‌ను గెలిపించు కోబోతు న్నారన్నారు. రాత్రనక, పగలనక పార్టీకోసం పనిచేసిన శ్రేణులకు శిరస్సువంచి వందనం చేశారు. నియోజక వర్గంలో ప్రచారం ఒక ప్రణాళి కాబద్ధంగా జరిగిందని, 131గ్రామా లు, రెండు పట్టణాలు, ఎనిమిది మండల కేంద్రాల్లో ఇంటింటికి వెళ్లి ముఖ్య నాయ కులతో కలిసి ప్రచారం చేశామ న్నారు. పట్టణం లోని మేధావులు, న్యాయ వాదులు, డాక్టర్లు అంతా తనవైపు ఏకపక్షంగా ఉన్నారని, చాలా గౌరవ ప్రదంగా బీఆర్ఎస్‌పార్టీ గెలువ బోతుందని, ఇందులో ఎవరికీ కించిత్ అను మానం కూడా లేదన్నారు. ఓటర్లను ప్రతి పక్షాలు ప్రలోభపెట్టాలని, బెది రించా లని చూసినా విచక్షణతో ఓటువేశారని, జనగా మలో తన గెలుపు తథ్యమనే నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వం మీద టీచర్లు, ఉద్యో గులకు కొంత బేధభావం ఉన్నప్పటికీ తనకు చాలామంది సలహాలు, సూచనలు అంద చేశారన్నారు. పార్టీ కార్య కర్తలు కాలికి బలపం కట్టుకుని పనిచేశారని, నా నామ్మ కాన్ని ప్రజలు వమ్ము చేయట్లేదని అను కుంటు న్నాన న్నారు. ప్రచారంలో భాగంగా తాను ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరు స్తానని ఈ సందర్భంగా పల్లా తెలిపారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన మిత్రులు తనకోసం పనిచేశారని, ఇక బీజేపీకి తాడుబొంగరం లేని పార్టీ అని, చిన్నపిల్లాడిగా బీజేపీ అభ్యర్థి విజ్ఞతతో ఉండాల్సిందిపోయి కార్యకర్తలతో కలిసి మా కార్యకర్తను కొట్టి తనను కొట్టిన విధంగా ఫీల్ అయ్యా రని ఎద్దేవా చేశారు. అదేవిధంగా సీపీఎం నాయ కుడు గుండాలాగ ప్రవర్తించా డని, ఏదైనా జరిగితే ఎన్నికల అధి కారులకు ఫిర్యాదు చేయ కుండా భౌతికదాడులకు దిగడం హేయనీయం అన్నారు. కార్యకర్తలపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టినట్లు, వారిపై చర్యలు తీసుకునేలా చూస్తా మని, ఎన్నికల అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిర్భయంగా ఆలోచించి మా గెలుపులో ప్రజల గెలుపు కూడా ఉంటుందని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి ఏబేలు పాల్గొన్నారు.




# ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

## మొదటి పేజి తరువాయి

శుక్రవారం ఏనుమాముల మార్కెట్ యార్డులోని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షణ్ముగ రాజన్ రిటర్నింగ్ అధికారులు షేక్‌రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణిలతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలలో పోలింగ్ నిర్వహించిన ఫామ్ 17 సి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధన పరిశీలకులు మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్నాయని, స్క్రూటిని పూర్తయిందని అన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్, అబ్జర్వర్ సమర్పించిన పోలింగ్ ఓట్ల వివరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు నియోజకవర్గాల్లో సక్రమంగా పోలింగ్ నమోదు ప్రక్రియ జరిగిన నేపథ్యంలో ఎక్కడ కూడా రిపోలింగ్ చేయాల్సిన అవసరం లేదని, కౌటింగ్ ఏర్పాట్లు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సాధారణ పరిశీలకులు షణ్ముగ రాజన్ రిటర్నింగ్ అధికారులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫారం 17సి ధ్రువపత్రాల ఆయా గోడౌన్ లలో భద్రపరిచి సీల్ వేయడం జరిగింది.

**కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణిలతో కలిసి ఏనుమాముల మార్కెట్ యార్డులలో వేర్వేరుగా మూడు కేంద్రాల్లో ఈనెల 3న నిర్వహించే కౌటింగ్ ఏర్పాట్లు పరిశీలించి పక్బందీ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వాసు చంద్ర, ఎంఓ అబిడ్‌ఆలీ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నాగేశ్వరరావు, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్‌పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా సాగడంలో భాగస్వాములైన వారందరికి కృతజ్ఞతలు

*మహబూబాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా సాగుటలో భాగస్వాములైన వారందరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు పోలింగ్‌కు పెద్దఎత్తున తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం ఓటర్లలో పెరిగిన చైతన్యంగా పెర్కొన్నారు. ప్రజాస్వామ్యంపై మరింత నమ్మకాన్ని పెంచారని ఇది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరికి తెలియజేసినందుకు ప్రతి ఒక్కర్ని అభినందిస్తున్నానన్నారు. ఆదర్శవంతంగా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దడమే కాక సహకారం అందించిన సిబ్బందికి ఈ మహాయజ్ఞంలో భాగస్వాములైన పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షా సమావేశం

## మొదటి పేజి తరువాయి



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రి యలో ఎన్నికల నిబంధన ప్రకారం వ్యవహరించాలని, కౌంటింగ్ విధులలో ఉన్న సిబ్బందికి కావాల్సిన వసతులు కల్పించాలని, మీడియా సెంటర్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు వెంట వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్‌చే కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన చర్యలు వ్యవహరించాల్సిన విధుల గురించి శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ జరుగుతున్న ప్రాంగణంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారిని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్, పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, సీపీఓ ఇస్మాయిల్, జిల్లా అధికారులు సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# కారుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### - ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హనుమకొండ పశ్చిమ నియోజకవర్గంలో కారును బలపరుస్తూ ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు పేరు పేరున ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన ఎన్నికల్లో 2,86,000 ఓటర్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటు వేశారని తెలిపారు. ఓటింగ్ పాల్గొన్న ఓటర్లందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నా గెలుపు కోసం అహర్నిషలు కష్టపడిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో కన్నా ఈ సారి భారీ మెజార్టీతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాతా మరింత బాధ్యతయుతంగా సేవ చేస్తానని తెలిపారు. హనుమకొండ నగరంలో అనేక మౌళిక సదుపాయాలు సమకూరుస్తామని హామి ఇచ్చారు. ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారం చేపడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గులాభి శ్రేణులకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 66 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఖాయమని, 40వేల పై చిలుకు మెజార్టీతో గెలుస్తామని భరోసా వ్యక్తం చేశారు.

